

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

శనివారం

16 ఆగస్టు 2025 పేజీలు : 08


# స్వర్ణాంధ్ర -2047 లక్ష్యసాధనకు కృషి



- జాతీయ జెండా ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించిన మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- ఆకట్టుకున్న పలు శాఖల శకటాలు
- శాఖల వారీగా అభివృద్ధి ప్రణాళికను వివరించిన మంత్రి
- 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ప్రథమ స్థానం సాధించిన విద్యాశాఖ శకటం
- దేశభక్తి ఉప్పొంగేలా కొనసాగిన సాంస్కృతిక ప్రదర్శనలు
- స్టాళ్లను సందర్శించిన మంత్రి నారాయణ, కలెక్టర్ ఆనంద్
- మాజీ సైనికులకు భూపట్టాల పంపిణీ చేసిన మంత్రి
- విశిష్ట సేవలు అందించిన వారికి మంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేత
- జిల్లా అభివృద్ధికి విజన్ యాక్షన్ ప్లాన్ డాక్యుమెంట్లు తయారు
- స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :**

స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధనలో భాగంగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో విజన్ యాక్షన్ ప్లాన్ డాక్యుమెంట్లను తయారు చేశామని, దీనికనుగుణంగా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నెల్లూరు పోలీసు కవాతు మైదానంలో అంగరంగ వైభవంగా జరిగిన వేడుకల్లో మంత్రి నారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్, జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ వెంట రాగా పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. శాంతి కపోతాలను ఎగరవేశారు. ఈ వేడుకలకు రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, జెడ్పి చైర్‌పర్సన్ అనం అరుణమ్మ,

-మిగతా 2లో





## కనక పట్టణంగా 'కావలి'



- కేంద్ర ప్రభుత్వ నిధులు రూ.17 కోట్లతో చేపట్టనున్న
- కావలి ట్రంకు రోడ్డు విస్తరణకు శంకుస్థాపన
- శంకుస్థాపన చేసిన ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే కృష్ణారెడ్డి

**కావలి, మేజర్‌న్యూస్ :**

కావలి ప్రాంతం కనకపట్టణంగా మారుతోందని, అనేక కార్యక్రమాలతో అభివృద్ధి దిశగా సాగుతుందని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. కావలి పట్టణంలోని ఎన్‌హెచ్ 167బీజీలో భాగంగా ట్రంక్ రోడ్డు విస్తరణకు

-మిగతా 3లో

## వైసీపీ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వైఎస్ఆర్ సీపీ నాయకులతో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర మహిళ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాని పూజిత, జాతీయ జెండా ఎగరవేసి.. జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ..

-మిగతా 3లో

## స్వాతంత్ర్య పరిరక్షణ మనందరి బాధ్యత

- బుచ్చి పట్టణంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- మహనీయుల త్యాగ ఫలితంగానే మనకు స్వాతంత్రం
- స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించుకుందాం
- భావి తరాల బంగారు భవిష్యత్తు కోసమే విజన్ 2047
- మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్బర్ భారత్ వంటి కార్యక్రమాలతో మన దేశం గ్లోబల్ లీడర్‌గా పురోగమిస్తుంది
- డీఎల్ఎన్ఆర్ హైస్కూల్‌లో స్వాతంత్ర్య సంబరాలలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

వివరాలు 3లో



# స్వర్ణాంధ్ర 2047 లక్ష్యసాధనకు కృషి



(మొదటి పేజీ తరువాయి)

నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, రాష్ట్ర ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, రాష్ట్ర కాలుష్య కాలుష్య నియంత్రణ మండి చైర్మన్ పి.కృష్ణయ్య, ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్‌రెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, జాయింట్ కలెక్టర్ కార్తీక్, నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ ఓబులేసు నందన్, నెల్లూరు, ఆత్మకూరు ఆర్డీవోలు అనూష, పావని ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలనుద్దేశించి మంత్రి నారాయణ మాట్లాడుతూ.. రాష్ట్రం లో పారదర్శకతతో కూడిన సుపరిపాలన అందిస్తూ, శాస్త్ర సాంకేతిక సహాయంతో నూతన విధానాలను అనుసరిస్తూ గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి, అవినీతి రహిత సమాజాన్ని నెలకొల్పడమే లక్ష్యంగా మన ప్రభుత్వం అకుంఠిత దీక్షతో పనిచేస్తుందన్నారు. అన్ని నియోజకవర్గాల్లో విజన్ యాక్షన్ ప్లాన్ డాక్యుమెంట్ల మేరకు ప్రణాళిక బద్ధంగా అభివృద్ధిని సాధించేందుకు ముందుకు సాగుతున్నట్లు మంత్రి వివరించారు. అనంతరం శాఖల వారీగా ప్రగతి నివేదికను మంత్రి తన సందేశం ద్వారా ప్రజలకు వివరించారు. వ్యవసాయ శాఖలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి అన్నదాత సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో ఒక లక్షా 35వేల ఎకరముల పంటలు సాగుచేసినట్లు చెప్పారు. పిఎం కిసాన్ పథకం కింద అర్హులైన ఒక లక్షా 68 వేల మంది రైతు కుటుంబాలకు 2 వేల రూపాయల చొప్పున, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఒక లక్షా 96 వేల రైతు కుటుంబాలకు 132 కోట్ల రూపాయలను అందించినట్లు చెప్పారు. వ్యవసాయ యాంత్రీ కరణ పథకం ద్వారా 1454 మంది రైతులకు 6.8 కోట్ల విలువైన యంత్ర పరికరాలను 2.83 కోట్ల సబ్సిడీతో అందించినట్లు చెప్పారు. 80శాతం సబ్సిడీతో 33 వ్యవసాయ డ్రోన్‌లను సరఫరా చేసినట్లు చెప్పారు. వ్యవసాయ అనుబంధ ఉద్యానవన, బిందు తుంపర్ల సేద్యం, సహకార శాఖల్లో ఘణనీమైన ప్రగతి సాధించినట్లు చెప్పారు. జలవనరుల శాఖ ప్రగతిని మంత్రి వివరిస్తూ.. 78 టిఎంసిల నిల్వ సామర్థ్యం గల సోమశిల రిజర్వాయరు కింద 2025-26 ఖరీఫ్ పంటకు 40.44 టిఎంసిల నీటి వినియోగంతో 3 లక్షల 64 వేల ఎకరముల ఆయకట్టుకు సాగునీరు, కండలేరు జలాశయం నుంచి 16టిఎంసిల నీటి వినియోగంతో 1.60 లక్షల ఎకరముల ఆయకట్టుకు జిల్లాలో సాగునీరు అందించేందుకు నిర్ణయించినట్లు చెప్పారు. మెట్ట ప్రాంత వరప్రసాదిని అయిన ఆనం సంజీవరెడ్డి హైలెవల్ కెనాల్, ఆనంసంజీవరెడ్డి సోమశిల ఎత్తిపోతల పథకం పనులు జరుగుచున్నవని చెపాపరు. సోమశిల ప్రాజెక్టు మరమ్మతుల కోసం 3.87కోట్లు మంజూరై టెండరు దశలో వున్నట్లు చెప్పారు. రామాయపట్నం పోర్టు పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, సుమారు 30వేల మందికి ప్రత్యేక్షంగా ఉద్యోగాలు లభిస్తాయన్నారు. అనంతరం జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ, మెప్మా, నెల్లూరు నగరపాలక సంస్థ, వైద్యారోగ్యశాఖ, గృహ నిర్మాణశాఖ తదితర శాఖల్లో అమలవుతున్న సంక్షేమ పథకాల పురోగతిని మంత్రి వివరించారు.

**ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన :**

పోలీసు కవాతు మైదానంలో ప్రదర్శించిన ప్రభుత్వ శాఖల శకటాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ, డ్వామా, నెల్లూరు నగరపాలక సంస్థ, గృహనిర్మాణశాఖ, జిల్లా వైద్యారోగ్యశాఖ, జిల్లా విద్యాశాఖ, వ్యవసాయశాఖ, జిల్లా అగ్నిమాపకశాఖ, స్త్రీ శిశు సంక్షేమశాఖ, రోడ్లు, భవనముల శాఖలు చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్లుప్తంగా వివరించేలా రూపొందించిన శకటాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

**విద్యాశాఖ శకటానికి ప్రథమస్థానం :**

విద్యావ్యవస్థలో అమలు చేస్తున్న కార్యక్రమాలను తెలుపుతూ చక్కగా ప్రదర్శించిన విద్యాశాఖ, సమగ్రశిక్షశాఖకు ప్రథమస్థానం, నెల్లూరు నగరపాలక సంస్థకు ద్వితీయస్థానం, వ్యవసాయ అనుబంధశాఖలకు తృతీయ బహుమతులు లభించాయి. ఆయా శాఖల అధికారులకు, సిబ్బందికి మంత్రి నారాయణ, కలెక్టర్ ఆనంద్ జ్ఞాపికలను అందజేశారు.



**దేశభక్తి ఉప్పొంగేలా సాంస్కృతిక ప్రదర్శనలు :**

పోలీసు కవాతు మైదానంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు దేశభక్తి ఉప్పొంగేలా సాగాయి. కోవూరు జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్, నెల్లూరు ఎస్ఆర్‌కె నెక్స్ట్ జనరేషన్ హైస్కూల్, కావలి ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాల నృత్యప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. పహల్గాం ఉగ్రదాడిని కళ్లకు కట్టినట్లు చూపిస్తూ, భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయాన్ని గర్వంతో కొనియాడాతూ.. కోవూరు జడ్పీ హైస్కూల్‌కు చెందిన 70మంది విద్యార్థినులు ప్రదర్శించిన ప్రదర్శన చూపరుల చేత ఔరా అనిపించింది. అలాగే జయహో జయహో అంటూ త్రివర్ణ పతాకాలను రెపరెపలాడిస్తూ ప్రతిఒక్కరిలో దేశభక్తి స్ఫూర్తిని కలిగించిన కావలి ట్రైబల్ వెల్ఫేర్ విద్యార్థినిల ప్రదర్శన, ఎస్ఆర్‌కె స్కూల్ విద్యార్థుల హమ్ ఇండియావాల ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నారు. మన దేశ గొప్పతనాన్ని చాటాయి. విద్యార్థిని, విద్యార్థులందరికీ మెమెంటోలను అందించి అభినందించారు.

**స్టాళ్లను సందర్శించిన మంత్రి, కలెక్టర్ :**

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పోలీసు కవాతు మైదానంలో వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రి నారాయణ, కలెక్టర్ ఆనంద్, జేసీ కార్తీక్, మున్సిపల్ కమిషనర్ నందన్, జిల్లాస్థాయి అధికారులు పరిశీలించారు. జిల్లా పంచాయతీ శాఖ, ఐసిడిఎస్, వ్యవసాయం, ఉద్యానవన శాఖ, మెప్మా, పాఠశాల విద్య, వైద్యారోగ్యశాఖ, పోలీసు, విద్యుత్ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరించేలా ఏర్పాటు చేసిన స్టాళ్లు అందరిని ఆకట్టుకున్నాయి. ఆయశాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను అధికారులు మంత్రి, కలెక్టర్‌కు వివరించారు.

**మాజీ సైనికుల భూ పట్టాల పంపిణీ :**

దేశ రక్షణ కోసం పని చేసిన మాజీ సైనికులకు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంత్రి నారాయణ చేతుల మీదుగా భూమి పట్టాలను పంపిణీ చేశారు. 55 మంది మాజీ సైనికులకు 180 ఎకరాల భూములకు సంబంధించి అసైన్‌మెంటు పట్టాలను అందించారు.

**చిరు వ్యాపారులకు షెల్టర్లు పంపిణీ చేసిన డిఆర్‌డిఏ :**

డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో పది మంది చిరు వ్యాపారులకు 5 లక్షల విలువ చేసే వ్యాపారానికి అనువైన షెల్టర్లను పంపిణీ చేసారు. ఒక్కొక్క షెల్టర్ విలువ 50వేలు. అలాగే ఐటిడిఏ ఆధ్వర్యంలో కుట్టుమిషన్లు అందించారు.

**విశిష్ట సేవలందించిన వారికి ప్రశంసాపత్రాలు పంపిణీ :**

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలందించిన అధికారులు, సిబ్బందికి, వివిధ రంగాల్లో ప్రతిభచూపిన కళాకారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు మంత్రి నారాయణ, జిల్లా కలెక్టర్ ఆనంద్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ వేడుకల్లో జిల్లాస్థాయి అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.























# స్వాతంత్ర్య పరిరక్షణ మనందరి బాధ్యత



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** భారత స్వాతంత్ర్య సంగ్రామంలో అసమాన ధైర్య సాహసాలు చూపిన నెల్లూరు జిల్లాకు చెందిన పొణకా కనకమ్మ, బెజవాడ గోపాలరెడ్డి, అనంత పద్మనాభం, కాసా సుబ్బారావు లాంటి దేశ భక్తుల త్యాగాలు నేటి తరానికి ఆదర్శం కావాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలోని డీఎల్ఎన్ఆర్ హైస్కూల్‌లో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ సంబరాల సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కోవూరు నియోజకవర్గ పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు తమ సాంస్కృతిక ప్రదర్శనలతో వీక్షకులను అలరించారు. విద్యార్థులు ఆలపించిన దేశభక్తి గీతాలు అలరించాయి. సుశిక్షితులైన సైనికులను తలపించేలా విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ చేసి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి గౌరవ వందనం చేశారు. అనంతరం విద్యార్థులు జన గణ మన గీతాపాలన చేస్తుండగా ఎమ్మెల్యే ప్రశాంతి మువ్వన్నెల పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.. అందరికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. స్వరాజ్యం కోసం అశువులు బాసిన అమరుల త్యాగాలను గౌరవించుకుంటూ, వారి త్యాగఫలంగా సాధించిన స్వాతంత్రాన్ని పరిరక్షించుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడి నాయకత్వంలో మేక్ ఇన్ ఇండియా, ఆత్మ నిర్భర్ భారత్ వంటి కార్యక్రమాలతో మన దేశం గ్లోబల్ లీడర్‌గా పురోగమిస్తుందన్నారు. భావి తరాల బంగారు భవిషత్తు కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ 2047 రూపొందించారన్నారు. నేటి విద్యార్థులే రేపటి దేశాభివృద్ధికి పునాదులన్నారు. విద్యార్థినీ, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను కోరారు. దేశ భవిషత్తును శాసించే విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ఆమె ఆశీర్వచనాలు అందచేశారు. గురువులు, తల్లి తండ్రులను గౌరవిస్తూ సాటి వారికి సహాయపడే సేవాభావం అలవర్చుకోవాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి విద్యార్థినీ విద్యార్థులకు హితోపదేశం చేశారు. అనంతరం సాంస్కృతిక ప్రదర్శనలలో ఉత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి పాళెం మున్సిపల్ ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, మున్సిపల్ కమీషనర్ బాలకృష్ణ, తహసీల్దార్ అంబటి వెంకటేశ్వర్లు, జొన్నవాడ ఆలయ ఛైర్మెన్ తిరుమూరు సుధాకర్ రెడ్డి, ఎంపీడీఓ శ్రీహరిలతో పాటు బుచ్చి పట్టణ వైస్ ఛైర్మెన్లు, కౌన్సిలర్లతో పాటు కోవూరు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు, టిడిపి బూత్, క్లస్టర్, యూనిట్ కన్వీనర్లు పాల్గొన్నారు.



## కనక పట్టణంగా 'కావలి'

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించి కేంద్ర ప్రభుత్వం నిధులు రూ.17 కోట్లతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డితో కలిసి ఎంపీ వేమిరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. కావలి పట్టణం చాలా అభివృధి చెందుతోందని, అభివృద్ధికి సమాంతరంగా రహదారులు విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. కావలి టౌన్‌లో ట్రాఫిక్ విపరీతంగా ఉన్న నేపథ్యంలో ఎమ్మెల్యే కృష్ణ రెడ్డి.. సమస్యను తన దృష్టికి తెచ్చిన వెంటనే కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసి నిధులు కోరామన్నారు. అడిగిన వెంటనే ఆయన స్పందించి 17.06 కోట్లు విడుదల చేశారని చెప్పారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి ఎంపీ వేమిరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే కృష్ణారెడ్డి అనుకున్నది సాధించేంత వరకు నిద్రపోడని, కావలి ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని చెప్పారు. ఇప్పటికే కోట్ల రూపాయల అభివృధి పనులు ప్రారంభించారని చెప్పారు. కావలి పట్టణాన్ని అభివృద్ధి చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తెచ్చిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ఎమ్మెల్యే కావ్యకృష్ణారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ కోతుగంటి అలేఖ్య, టిడిపి కావలి పట్టణ నాయకులు, టిడిపి నేతలు కేతంరెడ్డి వినోద్ రెడ్డి, జనసేన నాయకులు గుడిహరిరెడ్డి, ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఎంతో మంది మహనీయుల త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించిందని, భారతదేశంలో అన్ని కులాలు అన్ని మతాల వారు ఎంతో సంతోషంగా జరుపుకునే పండుగ ఆగస్టు 15 అని తెలిపారు. రాష్ట్రంలో నేడు అరాచక పాలన సాగుతుందని విమర్శించారు. ఏ వ్యక్తి స్వేచ్ఛగా తిరిగే పరిస్థితి లేదన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాని పూజిత మాట్లాడుతూ ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అత్యద్భుతం.. తిరంగా సంబరం

- కావలిలో అట్టహాసంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- ఉప్పొంగిన దేశభక్తి.. ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- కావలి పట్టణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అద్భుతం
- రేపటి భవిష్యత్తు యువత.. గొప్ప నాయకుల చరిత్రను తెలుసుకోవాలి
- దేశ పరాక్రమాలను పీఎం నరేంద్ర మోడీ ప్రపంచానికి చాటి చెప్పారు






**కావలి, మేజర్‌న్యూస్ :** కావలిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంబరాన్ని అంటాయి. ఒకపక్క సాంస్కృతిక కార్యక్రమాలు, మరోపక్క విద్యార్థుల కేరింతల నడుమ జాతీయ జెండా రెపరెపలాడింది. అడుగడుగునా దేశ భక్తి పెంపొందించేలా జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి మంత్రముగ్ధులయ్యారు. ముందుగా ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు జాతీయ జెండాలు చేతబూని ర్యాలీగా వెళ్లిన నేతలకు విద్యార్థులు పట్టణ ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వేదికపై వేసిన దేశభక్తి కార్యక్రమాలు చూపర్లను కట్టిపడేశాయి. అనంతరం కావలి ఐకానిక్ ప్లేస్ అయిన సెల్ఫీ పాయింటును ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సందర్శించారు. సెల్ఫీ పాయింట్ విశేషాలను ఎమ్మెల్యే ఎంపీకి వివరించారు. సందర్శన అనంతరం వేదికపైకి చేరుకున్న ఎంపీ వేమిరెడ్డి 100 అడుగుల స్తూపంపై ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయ జెండా రెపరెపలాడుతుండగా విద్యార్థులు, పట్టణ ప్రజలు హర్షధ్వానాలు పలికారు. ఈ సందర్భంగా ఎంపీ వేంరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. కావలిలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జిల్లాస్థాయిని తలపించాయని, ఎర్రకోటపై జెండా రెపరెపలాడిన విధంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. కావలి పట్టణానికి ప్రత్యేక గుర్తింపుని చేస్తూ ఐకానిక్ ప్లేస్‌ను ఏర్పాటు చేసి ఐ లవ్ కావలి అంటూ సెల్ఫీ పాయింట్ని తీర్చిదిద్దిన ఎమ్మెల్యేను ఎంపీ ప్రత్యేకంగా అభినందించారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచంలో భారతదేశాన్ని మూడవ ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దుతున్నారన్నారు. ఆపరేషన్ సింధూర్ చేపట్టి భారత సైనిక శక్తిని చాటి చెప్పారని పేర్కొన్నారు. ఈనాటి చిన్నారులే రేపటి దేశ భవిష్యత్తు అని యువత భారతదేశ చరిత్రను, పరాక్రమాలను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఎందరో త్యాగధనుల ఊపిరే ఈనాటి స్వాతంత్ర్య అని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న ప్రధాని నరేంద్ర మోడీ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి4 కార్యక్రమం ద్వారా పేదలను పేదరికం నుంచి బయటపడేసేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు. ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన వారు పేదలను దత్తత తీసుకొని అభివృద్ధి చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. దేశ విదేశాల్లో స్థిరపడిన వారు పేదలను అక్కున చేర్చుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. దేశభక్తి ఉప్పొంగేలా కావలిలో చేపట్టిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఎంతోమంది పోరాట వీరులు రక్తదారల తో స్వాతంత్ర్యం సిద్ధించిందని ప్రతి ఒక్కరిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. సిపాయిల తిరుగుబాటుతో ప్రారంభ మైన స్వాతంత్ర్య ఉద్యమం 1947 ఆగస్టు 15న సిద్ధించిందని మూడు కోట్ల మంది ప్రాణాలు అర్పిస్తే ఇది సాధ్యమైందన్నారు. జాతీయ జెండా రూపొందించిన పింగళి వెంకయ్యకు నెల్లూరుతో కావలితో ప్రత్యేక అనుబంధం ఉందని అలాంటి వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సీఎం చంద్ర బాబు ఆశయాలకు అనుగుణంగా కావలిని అభివృద్ధి చేసి తీరుతామని ఆయన స్పష్టం చేశారు. ఇక్కడ పుట్టి పెరిగి ఇతర దేశాల్లో ఉన్నవారు కన్నతల్లి రుణం తీర్చుకునేలా సహకరించాలని కోరారు. దేశ రక్షణలో నిరంతరం శ్రమిస్తున్న సైనికులకు ఆయన సెల్యూట్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతన కార్పొరేషన్ ఛైర్మన్ పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి, జనసేన అధ్యక్షులు అలహరి సుధాకర్, టిడిపి నేతలు బీద గిరి, ఏంసి ఛైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, నేతలు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, జనసేన నాయకులు గుడిహరి రెడ్డి, టిడిపి కావలి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవం

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని శ్రీ సరస్వతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యార్థినీ విద్యార్థులచే ప్రార్థన గీతాలాపన గావించారు. తదుపరి జండా ఆవిష్కరించి వందనం సమర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంకిరెడ్డి విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ.. మన దేశ స్వాతంత్ర సమరయోధుల పుణ్యఫలితంగా ఎంతో మంది అమరవీరులుగా తన ప్రాణాలను తృణప్రాయంగా వదిలేసి దేశానికి స్వాతంత్రం సంపాదించి పెట్టిన అమరవీరులను స్మరించుకోవాలన్నారు. వారి త్యాగ ఫలితమే ఈరోజు మనం స్వేచ్ఛగా తిరుగగలుగుతున్నామని అలాగే జీవించగలుగుతున్నామని ఆయన అన్నారు. ప్రస్తుతం దేశ ప్రజలలో స్వార్థపూరితమైన ఆలోచనలు కలిగి ఒక దేశాన్ని మరో దేశం ఆక్రమించుకోవాలని ఉద్దేశంతో ఎన్నో యుద్ధాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. రష్యా ఉక్రెయిన్ ఇరాన్ ఇజ్రాయిల్ ఈ విధంగా యుద్ధాలు చేసుకుంటూ ఆధిపత్య కోసం ప్రాకలాడుతున్నాయన్నారు యుద్దాల వల్ల సామాన్య ప్రజలు నష్టపోతారని వాళ్ళ జీవితాలు చిన్నాభిన్నమవుతాయని ఆలోచన లేకుండా తన యొక్క లక్ష్యాన్ని సాధించడం కోసం పోటీ పడుతున్నాయి అన్నారు. కావున విద్యార్థినీ విద్యార్థులు ఇప్పటినుంచి దేశభక్తిని కలిగి ఉండి దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే పాఠశాల స్థాయి నుంచే క్రమశిక్షణయుతమైన దేశభక్తి పరమైన భావాలను కలిగి ఉండాలని అప్పుడే ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందన్నారు మరో కరస్పాండెంట్ వెంకటరెడ్డి మాట్లాడుతూ మన దేశ రక్షణ కోసమై ఎంతోమంది సైనికులు పహారాకాస్తూ మనకు ప్రశాంతమైన జీవనాన్ని అందిస్తున్నారని తెలిపారు సైనిక వ్యవస్థ పటిష్టంగా ఉండటం వలన ఇండియా పాకిస్తాన్



యుద్ధంలో పాకిస్తాన్ ను మన సైన్యం మట్టి కల్పించిందన్నారు కావున విద్యార్థులుగా మీరు దేశభక్తిపై అచంచలమైన విశ్వాసం కలిగి సత్ప్రవర్తనతో మెలగాలని ఆయన తెలిపారు ఆర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ మన దేశం వందల సంవత్సరాలు బానిసత్వంతో మగ్గిపోయిందని అందుకోసం ఎంతోమంది తన ప్రాణాలను బలి చేసి స్వాతంత్ర్యాన్ని అందించారని అలాంటి స్వాతంత్ర్యాన్ని మనం కాపాడుకోవాలన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా దేశభక్తి పాటలు డ్యాన్సులు పిరమిడ్లు వేసి ఆనందాన్ని వ్యక్తం చేశారు దేశం పై ఉన్న మమకారంతో మన దేశం ఎంత గొప్పదో తెలియజేసే గేయాలను అలాగే మన జాతీయ జెండా ప్రాముఖ్యతను ప్రతిష్టను తెలియజేసే గేయాలను కూడా ఆలపించారు చివరిగా విద్యార్థిని విద్యార్థులు అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందంఆర్ వెంకటేశ్వర్ రెడ్డి జానీ భాష షకీలా శ్రీనివాస్ జయరామిరెడ్డి డి శ్రీనివాసులు రుక్సానా బాను రాధా మమత శిరీష తేజస్విని వై శ్రావణి నాగలక్ష్మి విద్యార్థినీ విద్యార్థులు ఉన్నారు.

# సత్యనారాయణ హార్డ్వేర్స్ అండ్ పెయింట్స్ నూతన షోరూం ప్రారంభం



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని సుబేదార్ పేటలో గాదంశెట్టి వెంకటేశ్వర్లు నూతనంగా ఏర్పాటు చేసిన సత్యనారాయణ హార్డ్వేర్స్ అండ్ పెయింట్స్ నూతన షో రూమ్‌ను నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, మాజీ నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్‌లు శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి విజయభాస్కర్ మాట్లాడుతూ.. స్వాతంత్ర దినోత్సవం రోజున పదిమందికి ఉపాధి కల్పించే షో రూమ్ ప్రారంభోత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. షోరూమ్ అధినేత గాదం శెట్టి వెంకటేశ్వర్లు ఇటువంటి షోరూమ్‌లు నెల్లూరు నగర నలుమూలల విస్తరింపజేసి దినదిన అభివృద్ధి చెందాలని వేమిరెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# విధుల్లో మేటి.. పాలనలో ఘనాపాటి

## అవార్డు అందుకున్న ఆర్డీవో పావని



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** విధుల నిర్వహణలో మేటి.. పరిపాలనలో ఘనాపాటి.. ప్రజలకు సేవలందించడంలో ఎవరూరారారు సాటి.. సమస్యలు పరిష్కరించడం ఆమె సంకల్పం.. పేదలను ఆదుకోవడం ఆమె లక్ష్యం.. ఉన్నతాధికారుల ఆదేశాలు శిరోధార్యం.. విపత్తుల సమయాల్లో మానవతాధక్పధంలో సేవలందించడం ఆమె నైజం.. అందరి మన్ననలు పొందాలనేది ఆమె ఆశయం.. అందువలనే అచిరకాలంలో ప్రప్రథమంగా ఆర్డీవో బాధ్యతలు చేపట్టి ఏడాదికూడా కానున్నా అటు జిల్లా యంత్రాంగం, ఇటు ప్రజానీకం ఎంతో సంతృప్తివ్యక్తం చేస్తుండగా ఆమె జిల్లా ఉత్తమ అధికారిణిగా ఎంపికై భారత స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయి ఉత్తమ ఆర్డీవో అవార్డును అందుకున్నారు. ఆమె పిన్నవయసులోనే ఆర్డీవోగా ఎంపికై తొలిపోస్టింగ్‌గా ఏడెనిమిదినెలల క్రితం ఆత్మకూరు రెవిన్యూ డివిజనల్ అధికారిణి (ఆర్‌డివో)గా బాధ్యతలు చేపట్టిన ఆమె భూమిరెడ్డి పావని. ఆమె శుక్రవారం స్వాతంత్ర్యదినోత్పవం సందర్భంగా ఉత్తమ ఆర్డీవోగా జిల్లా యంత్రాంగంచే ఎంపికకాబడి జిల్లా ఉత్తమ ఆర్డీవో అవార్డులను రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు డాక్టర్ పొంగూరు నారాయణ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌లచేతులమీదుగా స్వీకరించారు. తమ విధుల నిర్వహణలో ఏమాత్రం నిర్లక్ష్యం, అలసత్వం లేకుండా అంకితభావంతో పనిచేస్తుంటారు. ప్రజాసమస్యలపట్ల తీవ్రంగా స్పందిస్తుంటారు. నిజాయితీ, నిబద్ధత, నిరాడంబరత కలిగి సమర్ధవంతంగా తమ విధులను నిర్వహిస్తుంటారు. ప్రభుత్వ, ఉన్నతాధికారుల ఆదేశాలను శిరసావహించి సకాలంలో అమలుచేస్తుంటారు. ప్రజల సమస్యలను పరిష్కరించాలన్న తలంపు, సంకల్పంతో ఆమె పనిచేస్తుంటారు. తుఫాన్, వరదల సమయంలో అత్యంత అప్రమత్తంగా ఉంటూ అందరిని అప్రమత్తం చేస్తూ ఆమె కూడా జోరువానల్లో సైతం గ్రామాల్లో పర్యటిస్తూ తగు ఆదేశాలతో ఇబ్బందిపడుతున్న వారిని సురక్షితప్రాంతాలకు తరలింపజేయడంతోపాటు ఆమెకూడా స్వయంగా సేవలందిస్తుంటారు. దాంతో ఆమె ఉన్నత సేవలను అచిరకాలంలోనే గుర్తించిన జిల్లా యంత్రాంగం ఉత్తమ అవార్డును అందజేశారు. ఆమెకు అవార్డు లభించడంపట్ల అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల, వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో ఆమె ఉన్నత ఉద్యోగాలు పొందాలని, రాష్ట్ర స్థాయి అవార్డులు పొందాలని వారంతా ఆకాంక్షించారు.

# ఘనంగా ఉట్టి కార్యక్రమం




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని శ్రీ సరస్వతి ఉన్నత పాఠశాల నందు శుక్రవారం కృష్ణాష్టమి సందర్భంగా ముందస్తు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ముందుగా శ్రీకృష్ణుని విగ్రహానికి పూలమాలలు వేసి కాయ కర్పూరం చెల్లించి నమస్కారాలు చేసుకున్నారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోలు అంకిరెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలను వైభవంగా జరిపించారు విద్యార్థినీ విద్యార్థులు శ్రీకృష్ణుని గీతాలాపన చేసి అందరినీ ఆశ్చర్య చేశారు శ్రీకృష్ణుని స్తోత్రములు పాటలు కీర్తనలతో అలరించారు. తదుపరి ఉట్టి కార్యక్రమాన్ని జరిపించారు. విద్యార్థినీ విద్యార్థులు అందరూ ఎంతో ఉత్సాహంతో ఉట్టిగొట్టేందుకు పోటీలు పడ్డారు ఒకరిపై ఒకరు పోటాపోటీగా పుట్టి కొట్టేందుకు ఉత్సాహం చూపారు కొట్టి కొట్టిన విద్యార్థికి బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం ఆర్.శ్రీనివాస్ రెడ్డి టి.కృష్ణారెడ్డి ఆర్ వెంకట్ రెడ్డి శ్రీనివాస్ జానీ భాష జయరామిరెడ్డి షకీలా రుక్సానా భాను మమత శిరీష రాధా నాగలక్ష్మి వై శ్రావణి తేజస్విని విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

# వాడవాడల స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను వాడవాడల ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మొదటిగా కావలి మున్సిపల్ కార్యాలయంలో జి.శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆర్డిఓ ఆఫీస్‌లో జరిగిన జండా వందన కార్యక్రమానికి హాజరై తీవ్రమైన పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కావలి పట్టణంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. అలాగే కావలి వైసిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే కావలి పట్టణంలో ఎమ్మార్వో కార్యాలయం తాసిల్దార్ శ్రవణ్ కుమార్ త్రివర్ణ ప్రతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే కావలి ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్, రెండో పాట పోలీస్ స్టేషన్, రూరల్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కావలి పట్టణంలో ఉన్న ఐకాన్ సెంటర్లో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తిరువన్న ప్రతాకాన్ని ఆవిష్కరించి గణతంత్ర వేడుకల గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలను విద్యార్థునీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వివాహానికి హాజరైన తెలుగుదేశం జాతీయ ఉపాధ్యక్షులు బొల్లినేని



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని చాకలకొండ పంచాయతీ గొల్లవారిపల్లె గ్రామానికి చెందిన చుంచు మల్లికార్జున కుమార్తె కల్పన వివాహానికి తెలుగుదేశం జాతీయ ఉపాధ్యక్షులు బొల్లినేని వెంకట రామారావు హాజరయ్యారు ఈ సందర్భంగా నూతన వధువును మంగళాక్షతులతో ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కుటుంబ సభ్యులు బంధువులు హాజరయ్యారు.

# జడ్పీ హైస్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ నందు 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కుంచం నీరజ జాతీయ పతాకాన్ని ఎగరవేసి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేవి పాఠశాలలేనని, పాఠశాల స్థాయి నుండి విద్యార్థులు దేశ భక్తిని పెంపొందించుకోవాలని ఆమె తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో విద్యార్థులు వివిధ రకాల దేశానికీ స్వాతంత్యయ తెచ్చిపెట్టిన మహనీయుల వేష ధారనలు, చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలను చూపరులను యంతగానో ఆకర్షించాయి. అనంతరం విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ తరుణంలో కెనరా బ్యాంక్ తరపున ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ప్రతి క్లాస్‌కి ఒక మెరిట్ స్టూడెంట్ని తీసుకొని కెనరా బ్యాంక్ తరపున ప్రతిభగల విద్యార్థిని ఎంచుకొని ఒక్కొక్క విద్యార్థికి 5వేల రూపాయలు సైదాపురం కెనరా బ్యాంక్ మేనేజర్ జె.చైతన్య ఇస్తూ విద్యార్థులను ప్రోత్సహించడంలో తమదైన శైలిలో విద్యార్థులను ఆకట్టుకోవడం



జరిగింది. అనంతరం ఆటపాటల్లో ప్రతిభ సాధించిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది అనంతరం స్వీట్స్ పంచి ఈ కార్యక్రమాన్ని ఘనంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కుంచం నీరజ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, రిటైర్డ్ హెచ్ఎం వేణుగోపాల్ పాల్గొన్నారు.

# పీఎంపీ తరపున ప్రశంశా పత్రం అందుకున్న వేణుగోపాల్

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం నాడు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో ది ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, నెల్లూరు కి ప్రశంసా పత్రం ఇవ్వడం జరిగింది. ఈ ప్రశంశా పత్రంను జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ, జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. 2024-25 సంవత్సరంలో సమాజ సేవా రంగంలో బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించినందుకుగాను వారి విశిష్ట సేవలను గుర్తించి భారత స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంశా పత్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రశంసా పత్రం అందుకున్న శాఖవరపు వేణుగోపాల్ మాట్లాడుతూ.. 2024-25 సంవత్సరంకు గాను పీఎంపీ అసోసియేషన్ నెహ్రూ



యువకేంద్ర, జిఓఎన్జీవో యూత్ ఆఫీసర్ డాక్టర్ ఆకుల మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సమాజసేవ కార్యక్రమాలు, మెడికల్ క్యాంప్స్, వైద్య అవగాహన సదస్సులు, మొక్కలు నాటడం, స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛభారత్ కార్యక్రమాలు నిర్వహించినందుకు పీఎంపీ అసోసియేషన్‌ను ప్రవేట్ అవార్డ్స్ కింద సిఫారసు చేయగా ఈ ప్రశంశా పత్రం అందినదని తెలిపారు. ఈ ప్రశంసా పత్రం రావడానికి కారకులైన నెహ్రూ యువకేంద్ర యూత్ ఆఫీసర్ మహేందర్ రెడ్డి, రూడ్స్ చార్జిబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, పీఎంపీ జిల్లా నాయకులు షేక్ సత్తార్ గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, నరసాపురం ప్రసాద్, చిట్లూరి వీరయ్య, ఉప్పలపాటి రామదాస్, నంద్యాల మాలిని, సభ్యుల సహాయ సహకారాలుతో దీన్ని సాధించగలిగామని తెలియజేశారు.

# బీజేపీ కార్యాలయం నందు 79వ స్వాతంత్య దినోత్సవం

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా బీజేపీ కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి అద్వర్యంలో శుక్రవారం జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందన సమర్పణ గావించారు. ఈ సందర్భంగా వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ.. బ్రిటీషు పాలనా కాలంలో బ్రిటిష్ వారి కబంద హస్తాల నుండి 1947 ఆగస్టు 15వ తేదీన భారత దేశం స్వతంత్రంగా ఏర్పాటు అయిందని అన్నారు. స్వాతంత స్వాతంత్ర్య సమరంలోవారి నుండి మనదేశాన్ని హస్తగతం చేసుకునే సందర్భంలో ఎంతోమంది స్వాతంత్ర్య ఉద్యమంలో తమ ప్రాణాలను అర్పించారని అలాంటి త్యాగమూర్తులను మనం గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే బ్రిటిష్ వారు చేసిన ద్రోహం వాళ్ళ రెండు దేశాలుగా విడదీశారు అన్నారు దీనితో భారత్ పాకిస్థాన్ మధ్య మత కలహాలకు చోటు ఏర్పడింది అన్నారు ఇలాంటి పరిస్థిల్లో మన దేశం అంతో నష్టపోయినదని అన్నారు. బ్రిటిష్ వారు పోతూపోతూ మన దేశంలో సంపద అంత దోచుకొని వెళ్లారు అందువలన ఈనాటి కూడా మనం ఆర్థికంగా ముందుకు వెళ్లలేకుండా పోతున్నామన్నారు. ఆనాడు మనదేశంలో కొంతమంది స్వార్థపరులు బ్రిటిష్ వారితో కలిసి విభజనలో కుట్రలు చేసి దేశాన్ని ఆర్థికంగా దెబ్బతీశారన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశాన్ని




ముందుకు నడిపించి శాయశక్తులా కృషి చేస్తున్నారన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ఆయన జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కర్నాటి ఆంజనేయరెడ్డి, పి.సురేందర్‌రెడ్డి, వై.ఫణి రాజు, దువ్వూరు పరుశురాం, బాలకృష్ణారెడ్డి, సుభాషిణి, ప్రసన్నమ్మ, ప్రవీణారెడ్డి, సుబ్బారావు, గడ్డం విజయ్ కుమార్, ఎస్సీ పెంచలయ్య, భాస్కర్ గౌడ్, రాజశేఖర్ రెడ్డి, అశోక్ నాయుడు, గిరికుమార్, ప్రసాద్, మదన్ సాయిరెడ్డి, వెంకటేష్, మింగ కిరణ్ కుమార్, మస్తానయ్య, లాల్ కాజా మస్తాన్, కిషోర్, కీరణ్, రఘురామయ్య, నగేష్‌లు పాల్గొన్నారు.

# గుండె మడగల పాఠశాలలో జెండావిష్కరణ

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల గుండె మడగల నందు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ నగేష్ పతాకావిష్కరణ చేయడం జరిగింది. విద్యార్థినీ విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాఠశాల దాత గాలి రఘురామ నాయుడు పాఠశాలలో హిందీ వాలంటీర్ సహాయార్థం పదివేల రూపాయలను అలాగే



పాఠశాల సభా వేదిక నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని వీలైనంత త్వరగా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు హాజరవడం జరిగింది. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నటువంటి దాతలు రఘురామ నాయుడుకి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ నగేష్, ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు

## ఉత్తమ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా కలిశెట్టి

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని చుంచులూరు గ్రామానికి కలిశెట్టి రఘు ఏపీఎస్పీడీసీఎల్ నెల్లూరు సర్కిల్ పరిధిలో బెస్ట్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 2025 అవార్డుకి ఎంపికయ్యారు. ఈ



సందర్భంగా నెల్లూరులోని విద్యుత్ శాఖ ప్రధాన కార్యాలయం నందు జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమంలో విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ విజయన్ చేతుల మీదుగా శుక్రవారం ఈ అవార్డును అందుకున్నారు. వృత్తినే దైవంగా భావిస్తూ, ఎంతో నిబద్ధతతో, అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ, నీతి నిజాయితీలకు మారుపేరుగా అందరికీ మన్ననలు పొందుతున్న రఘు ఉత్తమ సేవలకు గుర్తింపుగా పురస్కారాన్ని అందుకోవడంతో గ్రామస్తులు, బంధు మిత్రులు సంతోషం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

## మర్రిపాడు తహసిల్దార్‌కు ఉత్తమ పురస్కారం

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండల ఇన్‌చార్జ్ తహసిల్దారుగా పనిచేస్తున్న అనిల్ కుమార్‌కు ఉత్తమ పురస్కార అవార్డు లభించింది. అవార్డును స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్రంలో



కలెక్టర్, ఎస్పీ, రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ చేతులమీదుగా ఈ అవార్డును అందుకున్నారు. అందుకు సంబంధించి తోటి ఉద్యోగస్తులు ఆయనను అభినందించారు. దీంతోపాటుగా మండలంలోని ప్రజానికం హర్షం వ్యక్తం చేశారు.

# నెల్లూరు నగరపాలక సంస్థ శకటానికి ద్వితీయ బహుమతి



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జిల్లాకు చెందిన వివిధ ప్రభుత్వ విభాగాల శకటాలను శుక్రవారం ప్రదర్శించారు. అందులో నెల్లూరు నగరపాలక సంస్థకు సంబంధించిన శకటానికి ద్వితీయ స్థానం లభించింది. అందుకుగాను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మాత్యులు డాక్టర్ పొంగూరు నారాయణ చేతుల మీదుగా నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ జ్ఞాపికను అందుకున్నారు. అదేవిధంగా నెల్లూరు నగరపాలక సంస్థలో తమ విధులలో అంకితభావం ప్రదర్శించినందుకు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ పొంగూరు నారాయణ, జిల్లా కలెక్టర్ ఆనంద్‌ల నుంచి ప్రశంసా పత్రములు అందుకున్నందుకు కార్పొరేషన్ వివిధ విభాగాల అధికారులు సుధేష్ణ, రామ నిర్మల, కిరణ్, రమేష్ బాబులను నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ.నందన్ ప్రశంసించి, అభినందనలు తెలియజేశారు.

## జడ్పీలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** జడ్పీలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ప్రాంగణంలో గాంధీజీ విగ్రహానికి జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జెడ్పీ సీఈవో జే.మోహన్ రావు చేతుల మీదుగా గాంధీజీ విగ్రహానికి శుక్రవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తరువాత జండా వందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పరిపాలన అధికారులు జిల్లా పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సర్వేపల్లిలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవం వేడుకలు




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని సర్వేపల్లి ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. వెంకటాచలంలోని జెడ్పీ హైస్కూలు, పీఏసీఎస్ కార్యాలయం, సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణాల్లో జాతీయ పతాకాన్ని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం (ఎస్ఈఐఎల్) కంపెనీ ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహానుభావులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. జిల్లాకు చెందిన పొనకా కనకమ్మ, ఆమంచర్ల గోపాలరావు, కాసా సుబ్బారావు, చతుర్వేదుల వెంకటకృష్ణయ్య, గూడూరు శేషారెడ్డి, ఏసీ సుబ్బారెడ్డి, ఇస్కా చెంచయ్య, సోమిరెడ్డి ఆదినారాయణ రెడ్డి తదితరులు స్వాతంత్ర్య పోరాటంలో చురుకుగా పాల్గొనడం గర్వకారణమన్నారు. 2047లో 100వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకోనున్న సందర్భంగా దేశం, రాష్ట్ర అభివృద్ధికి లక్ష్యాలను నిర్దేశించుకుని ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం నారా చంద్రబాబు నాయుడు ముందుకు సాగుతున్నారని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములం కావాల్సిన అవసరం ఉందన్నారు. వెంకటాచలం సామాజిక ఆరోగ్య కేంద్రానికి (ఎస్ఈఐఎల్) కంపెనీ సీఎస్ఆర్ నిధులతో రూ.52 లక్షల వ్యయంతో ఆపరేషన్ థియేటర్, వెంటిలేటర్, జనరేటర్, ఏసీలు, కంప్యూటర్లు, ఆర్వో ప్లాంట్ తదితర 22 పరికరాలను అందించిందని వివరించారు. పొదలకూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేసి అదనంగా మూడు బెడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తంగా సర్వేపల్లి నియోజకవర్గంలోని ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాల అభివృద్ధికి రూ.1.95 కోట్లు ఖర్చు చేస్తున్న కంపెనీకి కృతజ్ఞతలు తెలిపారు. ఆస్పత్రుల్లో మిగిలిన అవసరాల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్న వారు సమస్యల పరిష్కారానికి చొరవ చూపకపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు.

# రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న కేంద్ర ప్రభుత్వం : సీపీఎం




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** కేంద్రంలోని పాలకులు మన రాజ్యాంగ పీఠికలోని సెక్యులర్, సామ్య వాద పదాలను తొలగించాలని చెప్పడాన్ని నిరసిస్తూ సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ మండలం లోని సౌత్ మోపూర్ గ్రామంలో బహిరంగ అధ్యయన వేదిక (స్టడీ సర్కిల్) ను నిర్వహించారు. ఈ స్టడీ సర్కిల్ని బోధించిన ఎల్ఐసి నాయకులు ఆర్ నగేష్ మాట్లాడుతూ.. రాజ్యాంగంలోని మూల స్తంభాలు, మౌలిక సూత్రాలైన సెక్యులరిజం, సోషలి జం, సమాఖ్య వాదాలను లెక్కచేయకుండా నిర్ణయాలు తీసుకుంటూ ప్రజల హక్కులను రాష్ట్రాల హక్కులను కాలరాయాలనీ చూస్తున్నారని అన్నారు. దీనిలో భాగంగానే మత ప్రమేయం లేని రాజ్యం స్థానంలో నేరుగా ప్రధానమంత్రి, రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన మంత్రులు ఒక మతానికి సంబంధించిన కార్యక్రమాలలో పాల్గొనడం దుర్మార్గమని అన్నారు. జీఎస్టీ, ఒకే జాతి, నూతన విద్యా విధానం, ఒకే ఎన్నిక ల ద్వారా రాష్ట్రాల హక్కులను హరించి వేస్తుంటే మన రాష్ట్రంలోని పాలకులు వంత పాడుతున్నారని అన్నారు. మన రాజ్యాంగ మౌలిక స్వరూపం లోనే సెక్యులర్ స్వామ్యవాద భావాలు కలసి ఉన్నాయని, కాబట్టి పాలకుల కుటీల ప్రయత్నాలను అడ్డుకొని రాజ్యాంగాన్ని, సెక్యులర్ స్వామివాద భావాలను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత మనందరి పైన ఉందని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు, అల్లాడి గోపాల్, మండల కమిటీ సభ్యులు ఎంవి రమణ,జానా లక్ష్మీ ప్రసాద్, పాదర్తి మస్తానయ్య,బాలు ఆదిశేషయ్య అచ్చి అనంతయ్య, అట్లా అనిల్, శ్రీపతి వెంకయ్య గుడి రవీంద్ర ఏటూరు సాంబయ్య, ఎన్వి రమణయ్య, మణి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మువ్వన్నెల జెండా రెపరెపలాడిన రవి ఉన్నత పాఠశాల




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని రవి ఉన్నత పాఠశాలలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మువ్వన్నెల జెండాను రెపరెపలాడించారు. పాఠశాల యాజమాన్యం జి.శ్రీనివాసులు మహేష్ లు జెండాను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాకముందు దాదాపు 200 సంవత్సరాల పైగా భారతదేశం బానిసత్వాన్ని అనుభవించిందని బానిస శృంఖలాలనుండి విముక్తి చేయడం కోసం స్వాతంత్ర్య ఉద్యమ పోరాట నాయకులు నడుం బిగించి ముందుకు కదిలారు బ్రిటిష్ వారి చేత అనేకమైన కష్టాలను అనుభవించి జైళ్లకు వెళ్లి చివరికి స్వాతంత్ర్యాన్ని సంపాదించి పెట్టారన్నారు వారు సంపాదించిన స్వాతంత్ర్యాన్ని మనం ఈనాడు స్వేచ్ఛగా అనుభవిస్తున్నామన్నారు దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకుంటూ మన దేశ ఔన్నత్యాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు విద్యార్థులుగా ఎప్పటినుండే సత్ప్రవర్తన కలిగి దేశభక్తి భావాలతో ఆలోచన పరులై ఉండాలన్నారు అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం ప్రధానోపాధ్యాయులు పెంచలయ్య మోహన్ రెడ్డి విద్యార్థినీ విద్యార్థులు ఉన్నారు.

# ఆత్మకూరు డీఎస్పీకి ఉత్తమ అవార్డు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు డిఎస్‌పి కె.వేణుగోపాల్ శుక్రవారం భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు అందుకున్నారు. రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, జిల్లా ఎస్‌పి కృష్ణకాంత్‌ల చేతులమీదుగా వేణుగోపాల్‌రావు ఉత్తమ డిఎస్‌పి అవార్డు అందుకున్నారు. ఆయన తమ డివిజన్ పరిధిలో శాంతిభద్రతలపరిరక్షణ, నేరాల అదుపు, అసాంఘికకార్యకలాపాల నియంత్రణ తదితర అన్ని అంశాల్లో అత్యంత సమర్ధవంతంగా విధులు నిర్వహించి మంచి ఫలితాలు సాధించారు. పాలనాసామర్థ్యం కలిగి వ్యవహరిస్తుండడంతో జిల్లా యంత్రాంగం ఆయనను గుర్తించి ఉత్తమ డిఎస్‌పిగా జిల్లాస్థాయిలో ఎంపికచేశారు. ప్రజలతో మమేకంగా ఉంటూ తమ పరిధిలోని పోలీస్‌అధికారులు, సిబ్బందిని నిరంతరం అన్నిఅంశాల్లో అప్రమత్తం చేస్తూ అత్యంత అంకితభావం, చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తుంటారు. ఇటు ప్రజలు, అటు జిల్లా అధికారయంత్రాంగం ఆయన సేవలపట్ల అత్యంత సంతృప్తి వ్యక్తం చేస్తుంటారు. వివాదరహితుడుగా ఆయన పేరుగాంచారు. వేణుగోపాల్‌కు ఉత్తమ అవార్డు లభించడంపట్ల స్థానిక పోలీస్‌అధికారులు, సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను అభినందించారు.

## మంత్రి చేతులమీదుగా ప్రశంసపత్రం

# అందుకున్న కావలి డీఎస్పీ శ్రీధర్



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కావలి డివిజన్ పోలీస్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అతి తక్కువ కాలంలో ఉన్న అధికారుల మనలను పొంది శాంతి భద్రతల విషయంలో ఎక్కడ రాజీ పడకుండా విధి నిర్వహణలో కూడా నియమ, నిబద్ధత కలిగి ఉన్న కావలి డిఎస్పి శ్రీధర్ కి ఉత్తమ ప్రశంస పత్రాన్ని శుక్రవారం నెల్లూరులో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో జరిగిన కార్యక్రమంలో మునిసిపల్ శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, జిల్లా ఎస్పీ సమక్షంలో ఈ అవార్డును అందుకున్నారు.

# వాడవాడలా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలో తహసీల్దార్ కార్యాలయం, సబరిజిస్టర్, పోలీస్ కార్యాలయం, పంచాయతీ కార్యాలయం, మండల కార్యాలయం, విద్యాశాఖ అధికారి కార్యాలయం, మేకపాటి గౌతమ్ రెడ్డి వ్యవసాయ కళాశాల, డిగ్రీ కళాశాల, ప్రభుత్వం, ప్రవేట్ పాఠశాలలో శుక్రవారం జాతీయ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ.. ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగఫలం మనం ఈరోజు జరుపుకుంటున్న 79వ జాతీయ స్వాతంత్ర దినోత్సవం. దేశంలోని 140కోట్ల మంది ప్రజలు జరుపుకునే ఒకే ఒక పండుగ స్వాతంత్ర దినోత్సవం. జాతీయ సమైక్యత సమానత్వం సౌభ్రాతృత్వాలకు ప్రతీక మన జాతీయ స్వాతంత్ర దినోత్సవం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామ్ మోహనరావు సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ ఇంద్రశేనారెడ్డి, ఎంపీడీఓ అప్పాజీ, ఎంఈఓలు తోట శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, అగ్రికల్చర్ కళాశాల డీన్ కృష్ణారెడ్డి, మాణికుమార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సొసైటీ కార్యాలయంలో జెండా ఎగురవేసిన సొసైటీ చైర్మన్ చల్లా



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు సొసైటీ కార్యాలయంలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు సీఈవో మేకల రమణయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ.. భారతదేశం స్వాతంత్ర్యాన్ని పొంది 78 సంవత్సరాలు గడిచాయని ఈ కాలంలో దేశం ఎంతో అభివృద్ధి పథంలో పయనించిందన్నారు కానీ ప్రస్తుత పరిస్థితులలో అనేక సవాళ్లు ఎదురవుతున్నాయని వాటన్నింటినీ అధిగమించి దేశాన్ని ముందుకు నడుపుతూ సమస్యలన్నింటినీ దాటుకుంటూ ఉన్నామన్నారు. దేశం అనేక సమస్యలను ధీటుగా ఎదుర్కొంటుందని ఆయన అన్నారు. అలాగే రాబోవు రోజుల్లో సొసైటీలకు మహర్దశ ఉంటుందన్నారు. దీంతో రైతన్నలకు ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే పరిష్కరించుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ నాయుడు ఎం.వెంకటేశ్వర్లు కోడూరు నాగిరెడ్డి గని శ్రీనివాస నాయుడు గూడా నర్సారెడ్డి కొండపల్లి వెంకటేశ్వర నాయుడు సొసైటీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# వైసీపీ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వైసీపీ నాయకులతో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత జాతీయ జెండా ఎగరవేసి జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా పూజిత మాట్లాడుతూ.. భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఎంతోమంది మహనీయుల త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించిందని కాకాణి పూజిత అన్నారు. భారతదేశంలో అన్ని కులాలు అన్ని మతాల వారు ఎంతో సంతోషంగా జరుపుకునే పండుగ ఆగస్టు 15 అని తెలిపారు. మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడుస్తూ ప్రతి పౌరుడు భారత దేశ కీర్తి పతాకాలను చాటే విధంగా నడుచుకోవాలని ఆమె ఆకాంక్షించారు. పర్వత రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ కార్యాలయంలో నాయకులు కార్యకర్తల సమక్షంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కొన్ని వేల మంది స్వాతంత్ర్య సమర యోధుల ప్రాణ త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం సిద్ధిచ్చిందని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలితంగానే ఈరోజు మనం స్వేచ్ఛా, సమానత్వంతో జీవిస్తూ స్వాతంత్ర్య ఫలాలను అనుభవిస్తున్నామన్నారు. ఆదిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పౌరులు స్వేచ్ఛ సమానత్వం పొందే విధంగా వీలు కల్పిస్తున్నాయన్నారు. ఏ ఉద్దేశంతో భారతదేశానికి మహనీయులు స్వాతంత్రం తీసుకువచ్చారో ఆ దిశగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైసీపీ ప్రభుత్వంలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు గొప్ప పాలన అందించారని తెలిపారు. ముఖ్యంగా గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో వైయస్ జగన్మోహన్ రెడ్డి అట్టడుగు వర్గాల ప్రజలకు సంక్షేమం అభివృద్ధి ఫలాలను చేరువ చేశారని తెలిపారు. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో పరిస్థితులు చూస్తుంటే. అటవీక రాజ్యం గుర్తొస్తుందన్నారు. కూటమి ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ చేస్తున్న ఆకృత్యాలను చూసి ఈరోజు ప్రజలు అసహ్యించుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. భారతదేశానికి ఒక గొప్ప రాజ్యాంగం ఉండాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌తో పాటుగా కొంతమంది మహనీయులు కృషి చేసి భారతదేశానికి గొప్ప రాజ్యాంగం తీసుకువచ్చి ప్రజాస్వామ్య విలువలను సంరక్షించేలా విధానాలు రూపొందిస్తే ఈరోజు తెలుగుదేశం పార్టీ రాజ్యాంగ విలువలను కాలరాస్తూ దుర్మార్గంగా వ్యవహరిస్తుందన్నారు. పులివెందుల ఎలక్షన్స్‌లో ప్రజాస్వామ్యాన్ని కూని చేసేలాగా వైఎస్ఆర్సిపి నాయకులు ప్రజల పట్ల వ్యవహరించిన తీరు దుర్మార్గం అన్నారు. పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకొని మీడియా గొంతు నొక్కి తెలుగుదేశం పార్టీ పులివెందుల జడ్పిటిసి ఎన్నికల్లో చేసిన అరాచకం ప్రజలందరూ చూశారన్నారు. ఏ వ్యక్తి బయటకు వచ్చి స్వేచ్ఛగా ఓటు వేయలేని విధంగా దౌర్జన్యం చేసి టిడిపికి సంబంధించిన వ్యక్తుల చేత ఏకపక్షంగా ఎలక్షన్ నిర్వహించడం చూస్తుంటే ఈ సమాజం ఎటు పోతుందో అన్న ఆందోళన ప్రతి ఒక్కరిలో కలుగుతుందన్నారు. వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వంలో, వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో పులివెందులను ఏ విధంగా అభివృద్ధి చేశారో ప్రజలందరికీ తెలుసన్నారు. కడప, పులివెందులలో తాగునీరు, రోడ్లు, స్కూల్స్, వ్యవసాయ రంగం, విద్యుత్, ఎయిర్ పోర్ట్ వీటన్నిటిని ఎంతో చక్కగా వైయస్ కుటుంబం అభివృద్ధి చేసిందన్నారు. ఈ రెండు ప్రాంతాల్లో ఉండే ప్రజలకు వైఎస్ కుటుంబంతో ఎంతో అనుబంధం ఉందన్నారు. అలాంటి పులివెందులలో ఈరోజు వైఎస్ఆర్సిపి అభ్యర్థికి డిపాజిట్ రాకుండా చేశామని తెలుగుదేశం పార్టీ నేతలు కాలర్ ఎగరవేస్తూ విర్రవీగడం చూస్తుంటే వారు ఎంత దుర్మార్గంగా వ్యవహరించారో అర్థమవుతుందన్నారు. ఈవీఎంల ద్వారా మోసం చేయగలిగాము, బ్యాలెట్ పేపర్ విధానంలో కూడా ఎన్నికలు జరిగినా మేము మోసం చేయగలమన్న విధానంతో ఈరోజు తెలుగుదేశం పార్టీ ముందుకు వెళ్తుంది అంటే. ఆ పార్టీని ప్రజలు అసహ్యించుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీ అవలంబిస్తున్న ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలకు ప్రజలే ఆ పార్టీకి భవిష్యత్తులో తగిన బుద్ధి చెబుతారని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజాస్వామ్యన్ని పరిరక్షించే విధంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముందుకెళ్తుందని ఈ రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని మళ్ళీ అధికారంలోకి వచ్చి.. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి పాలన అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వీఎస్‌యూలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ విద్యా విధానం (ఎంఈపి-2020), డిజిటలైజేషన్, సముద్ర వనరుల పరిశోధన, బస్సు సౌకర్యం వంటి అంశాలను ప్రస్తావించారు. 2025లో పురుషుల సాఫ్ట్‌బాల్ జట్టు ఆల్ ఇండియా సాఫ్ట్ బాల్ టోర్నమెంట్‌లో మొదటి స్థానం, భారీ యోగా కార్యక్రమం విజయవంతం, ఫ్యాకల్టీ సభ్యులు జాతీయ స్థాయి అవార్డులు, ఉత్తమ పరిశోధనా పత్రం పురస్కారాలు అందుకోవడం, విద్యార్థులు జాతీయ-అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం విశ్వవిద్యాలయ ప్రతిష్ఠను పెంచిన విజయాలుగా పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ప్రశంసా పత్రాలు అందజేశారు. భవిష్యత్‌లో ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ సాధించడం, క్వాంటమ్ మిషన్ విజయవంతంగా అమలు చేయడం లక్ష్యాలుగా ఉపకులపతి తెలిపారు. వేడుకలో రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత, ప్రిన్సిపల్ ఆచార్య సిహెచ్. విజయ, విభాగాధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్ఎస్ఎస్ కేడెట్లు పాల్గొన్నారు.

# పంచాయతీ అభివృద్ధిలో అధికారులు భాగస్వామ్యం కావాలి

**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** సీతారామపురం పంచాయతీ అభివృద్ధిలో అధికారులు ప్రజలు భాగస్వాములై ముందుకు సాగాలని సీతారామపురం సర్పంచ్ కొడవటికంటి భాగ్య కుమారి తెలిపారు. శుక్రవారం నాడు సచివాలయంలో జరిగిన అధికారులతో సమీక్ష సమావేశంలో భాగ్య కుమారి మాట్లాడుతూ వ్యాపారులను చైతన్య పరిచి దుకాణాల వద్ద డస్ట్ బిన్లు ఏర్పాటు చేసేలా చూడాలని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్య సీతారామపురం సాధ్యమవుతుందని తెలిపారు. వ్యర్థాలను డంపింగ్ కేంద్రాల వద్దకు తీసుకుని పోయేలా శానటరీ సిబ్బంది పనిచేస్తున్నారని, వీరు పనితీరు చాలా బాగుందని తెలిపారు. ముఖ్యంగా పంచాయతీ పురవీధులలో మురుగు కాలువల అనుసంధానం త్వరలోనే చేపడతామని, సీసీ రోడ్లు సైతం చేపడుతామని తెలిపారు. ముఖ్యంగా శ్రీరామ్ నగర్ కాలనీలో మంచినీటి బోరు సిమెంట్ రోడ్లు వేసే లాగా త్వరలో ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీతారామపురం పంచాయతీ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దేవర వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు. జాతీయ జెండా ఆవిష్కరించి సీతారాంపురం ప్రజలకు 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.




## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పొదలకూరు పట్టణంలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ శివకృష్ణయ్య, పోలీస్ స్టేషన్ లో ఎస్సై మహమ్మద్ హనీఫ్, సామాజిక ఆరోగ్య కేంద్రంలో సూపరిండెంట్ ప్రసాద్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నరసింహారావు జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోనూ జాతీయ జెండాను ఎగరవేసి విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎస్సై హనీఫ్ మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగఫలమే నేటి స్వాతంత్ర దినోత్సవ వేడుకలని అన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన నాయకులను స్మరించుకుంటూ ప్రతి ఒక్కరూ శాంతి, అహింస మార్గంలో నడవాలని సూచించారు.

## వీఎస్‌యూకు జిల్లాస్థాయి గుర్తింపు



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు పెరట్ గ్రౌండ్‌లో శుక్రవారం జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విక్రమ సింహపురి విశ్వవిద్యాలయానికి జిల్లాస్థాయి గుర్తింపు లభించింది. విద్యారంగంలో విశిష్ట సేవలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకైన పాత్రకు గాను జిల్లా పురపాలక మంత్రి పొంగూరు నారాయణ, కలెక్టర్ ఓ ఆనంద్, జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ సమక్షంలో విశ్వవిద్యాలయ అధ్యాపకులు ఆచార్య సుజా ఎస్. నాయక్, డాక్టర్ వి.శైలజ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.సుశీల, సహాయక రిజిస్ట్రార్ డాక్టర్ జి.సుజయ్ కుమార్‌లకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా విశ్వ విద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు, విశ్వవిద్యాలయ ప్రతిష్టను పెంపొందించినందుకు సిబ్బందిని అభినందించారు.

## పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని ఇన్ఫాంట్ జీసస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ ఎస్ జెండాను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. 79వ స్వాతంత్ర్య దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను గతంలో స్వాతంత్రం రాకముందు ఉన్న పరిస్థితులను వచ్చిన తర్వాత 78 సంవత్సరాలలో జరిగిన అభివృద్ధిని గురించి విద్యార్థులకు వివరించారు. అలాగే ప్రస్తుతం ప్రపంచ దేశాలలో జరుగుతున్న పరిణామాలను ప్రజల యొక్క ఆలోచన విధానాన్ని గూర్చి తెలియజేశారు ప్రస్తుతం దేశాల మధ్య ఆధిపత్యం పోరు జరుగుతుందని దానికోసమే యుద్ధాలు ప్రారంభమయ్యాయనున్నారు కనుక ఈ పరిస్థితిని అధిగమించేందుకు భారతదేశం తటస్థ విధానాన్ని అనుసరిస్తూ ఎవరి వైపు మొగ్గు చూపక మన సార్వభౌమత్వాన్ని కాపాడుకుంటూ వస్తుందన్నారు. కావున విద్యార్థులు ఇప్పటినుండే దేశభక్తిని కలిగియుండి క్రమశిక్షణయుతంగా ఉండాలని అప్పుడే ఉత్తమ పౌరులుగా కొనియానపడతారన్నారు. తదుపరి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు విద్యార్థిని విద్యార్థులు పోటీలు బడి డాన్సులు పాటలు పాడారు అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం ప్రధానోపాధ్యాయులు బసవాచారి ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవం



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పోలీసు అధికారులు ఘనంగా నిర్వహించారు. కుటుంబ సమేతంగా క్యాంపు కార్యాలయంలో, తదుపరి పోలీస్ కార్యాలయంలో శుక్రవారం జాతీయ పతాకాన్ని ఎగురవేసిన జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ముందుగా జిల్లా ప్రజలకు, పోలీసు యంత్రాంగానికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశం కోసం నిండు మనసుతో తపనపడి స్వాతంత్ర పోరాట వీరుల, వీర నారీమణుల త్యాగఫలమే మన స్వతంత్రం అని.. స్వతంత్ర సమర యోధుల స్ఫూర్తితో పోలీసు అధికారులు సిబ్బంది శాంతి భద్రతలను కాపాడుతూ విధిగా, ఐక్యమత్యంగా ముందుండి ప్రజారక్షణ, ప్రజాసేవలో వారి వారి కర్తవ్యాన్ని నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని ఆయన తెలియజేశారు. స్వాతంత్ర సమరయోధులను గుర్తు చేసుకుంటూ వారిని స్ఫూర్తిగా తీసుకొని ఎల్లవేళలా దేశ సేవకు, సంసిద్ధులై ఉండాలని ఎస్పీ ఆకాంక్షించారు. అనంతరం పోలీస్ కుటుంబ పిల్లలతో మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయ సాధన కోసం విద్యాభ్యాసం చేసి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, మహనీయులను ఆదర్శంగా తీసుకొని భావితరాలకు దేశ ఉన్నతకి పాటుపడాలని ఆయన తెలియజేశారు. జాతీయ పతాకాన్ని ఎగరవేసిన అనంతరం క్యాంప్ ఆఫీస్, స్పెషల్ బ్రాంచ్, డిపిఓ సిబ్బందికి స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. తనంతరం జిల్లా పోలీసు కవాతు మైదానంలో నిర్వహించిన జెండా వందనం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణతో కలిసి గౌరవ వందనం స్వీకరించారు అనంతరం జాతీయ జెండాను ఎగరవేసి, శాంతికి చిహ్నంగా పావురాలు, త్రివర్ణ పతాక రంగులతో ఉన్న బెలూన్లను వదిలి 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజా రక్షణే ధ్యేయముగా అహర్నిశలు కృషి చేస్తూ విధులు నిర్వహిస్తున్న జిల్లా పోలీసు యంత్రాంగం యొక్క సేవలు అనిర్వాచనీయమని అన్నారు. తరువాత జిల్లా ఉన్నత అధికారులు, రాజకీయ ప్రముఖులందరూ జిల్లా యొక్క అభివృద్ధికి అన్ని శాఖలు చేపట్టిన, చేపట్టబోయే కార్యక్రమాల గురించి వివరించారు. ప్రభుత్వ ప్రగతిని సూచించే శకటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. పెరేడ్ కమాండర్ ఏఆర్ డీఎస్పీ చంద్రమోహన్ ఆధ్వర్యంలో అద్భుతంగా పెరేడ్ నిర్వహించిన పోలీస్ అధికారులు, బ్యాండ్, సిబ్బందిని అభినందించిన ఎస్పీ, అతిధులు, ప్రజలు అనంతరం అత్యంత ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రములు మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, పోలీస్ అధికారులు సిబ్బంది, ఇతర అన్ని శాఖల అధికారులు, రాజకీయ ప్రముఖులు, విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.

# ఎందరో మహానుభావుల త్యాగఫలమే నేటి స్వాతంత్రం

### మేయర్ పొట్లూరి స్రవంతి




**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** ఎందరో మహానుభావుల త్యాగాల ఫలాన్ని స్వాతంత్రం రూపంలో నేడు మనం అనుభవిస్తున్నామని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతిఒక్కరూ బాధ్యత వహించాలని నగర పాలక సంస్థ మేయర్ పొట్లూరి స్రవంతి పేర్కొన్నారు. 79 వ స్వతంత్ర దినోత్సవాన్ని నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం ఉదయం నిర్వహించారు. ముందుగా కమిషనర్ వైఓ నందన్‌తో కలిసి జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి మేయర్ నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ జెండాను మేయర్ ఆవిష్కరించి మాట్లాడారు. స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆమె సూచించారు. ప్రజలంతా తమ కర్తవ్యాలను క్రమశిక్షణగా నిర్వహిస్తే దేశం సుభిక్షంగా మారుతుందని మేయర్ తెలిపారు. అనంతరం కమిషనర్ వై.ఓ నందన్ మాట్లాడుతూ.. స్వతంత్ర సంగ్రామంలో పాల్గొన్న మహనీయుల జీవితాలను యువత ఆదర్శంగా తీసుకుని, భారతావని అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. వేడుకలలో భాగంగా మున్సిపల్ పాఠశాలల ఎన్‌సీసీ విద్యార్థులు ప్రదర్శించిన కవాతు, డ్రిల్, బ్యాండ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా నగర పాలక సంస్థలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వివిధ విభాగాల అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను మేయర్, కమిషనర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సత్తార్, రామకృష్ణ, నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది, మున్సిపల్ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నాగులపాడులో అంకాలపరమేశ్వరిదేవి విగ్రహప్రతిష్ట



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం నాగులపాడులో రాష్ట్ర దేవాదాయశాకామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆశీస్సులతో శ్రీఅంకాల పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో అమ్మవారి నూతన విగ్రహప్రతిష్టా మహెూత్సవం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈనెల 12వ తేదీ నుండి 14వ తేదీ వరకు ఈ విగ్రహప్రతిష్ట ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని చెర్లోయడవల్లికి చెందిన బ్రహ్మశ్రీ వేదమూర్తులు, ఆగమశాస్త్రపండితులు, శ్రీకోదండరామస్వామి దేవాలయ ప్రధానఅర్చకులు శ్రీశ్రీశ్రీ దైవజ్ఞగూడా కళ్యాణ్‌కుమార్‌శర్మ ఆధ్వర్యంలో ఈకార్యక్రమాలు నిర్వహించారు. 12వతేదీ ఉదయం గణపతిపూజ, పుణ్యాహవచనం, నాంది, దీక్షాబంధనం, కలశస్థాపనములు, రుత్విక్‌వరవరణం, పంచగవ్వారాధనం, మంగళహారతి, తీర్థప్రసాదవితరణ, సాయంత్రం గణపతిపూజ, మృత్యం గ్రహణం, అంకురారోహణం, యాగశాలప్రవేశం, అగ్నిప్రతిష్ట, అఖండదీపారాధన, నవగ్రహపంచలోకపాలక అష్టదిక్పాలక, సర్వతోభద్రావాహనం, జలాధివాసం, మంగళహారతి, తీర్థప్రసాదవితరం కార్యక్రమాలు నిర్వహించి 13వతేదీన ఉదయం ప్రాత:కాల గణపతిపూజ, వేదపారాయణం, వాస్తుహెూ మం, అవాహిత దేవతాహెూమములు, అధివాసహెూమములు, క్షీరాధివాసము, రుద్ర, చండీహెూమము, గ్రామోత్సవం, మంగళహారతి, తీర్థ ప్రసాదం, సాయంత్రం సాయంకాల గణపతిపూజ, వరుణపూజ, మహాస్న పనం, ప్రదానఅధివాస హెూమములు, పుష్పాధివాసము, శయ్యాదివాసం, మంగళహారతి, తీర్థప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. 14వతేదీ ప్రాత:కాలగణపతిపూజ, వేదపారాయణం, గర్తపూజ, యంత్రప్రతిష్ట, రత్నాన్యాసం, విగ్రహప్రతిష్ట,కుంభాభిషేకం, బలిప్రదానం, పూర్ణాహుతి, సర్వదర్శనం, మంగళహారతి, తీర్థప్రసాదవితరణ: నిర్వహించారు.



సోమవరపు సురేంద్రరెడ్డి దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. అర్చకుల వేదమంత్రాల మధ్య నూతన విగ్రహప్రతిష్టా మహెూత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా అర్చకుడిని సురేంద్రరెడ్డి దంపతులు ఘనంగా సన్మానించారు. భక్తులు విరివిగా ఈ కార్యక్రమాలకు హాజరై అమ్మవారికృపకు పాత్రులయ్యారు.


సూర్య నేటి దినపత్రిక



విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్‌ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

9000118811, 9000483583


### కాకాణి పూజిత అభినందనలు : వైసీపీ నాయకులు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్సిపి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నగర వైస్సార్సీపీ నాయకులు ఇటీవల వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన కాకాణి పూజితను శుక్రవారం కలిసి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కాకాణి పూజిత పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసి కార్యకర్తలకు అండగా ఉండాలని కోరారు.

### స్వాతంత్ర దినోత్సవం రోజున మొక్కలు నాటిన వీబీఆర్



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** భారత 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. స్థానిక నారాయణ మెడికల్ కళాశాల ఆవరణలో శుక్రవారం మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి యువత దేశం కోసం పాటుపడాలన్నారు. స్వాతంత్రం కోసం పోరాడిన ఎంతోమంది సమరయోధుల ఫలితమే స్వాతంత్ర దినోత్సవం అని వేమిరెడ్డి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నేతలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌కు గురై రెండు దుకాణాలు దగ్ధం

## సుమారు 25 లక్షలు నష్టం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని మహాలక్ష్మి లైనింగ్ వర్క్స్, ఆటో మెకానికల్ వర్క్స్ రెండుదుకాణాలు విద్యుత్ షార్ట్ సర్టిఫికెట్ గురై దగ్ధమయ్యాయి. మహాలక్ష్మి లైనింగ్ వర్క్స్ యజమానురాలు పాలూరు బుజ్జమ్మ తెలిపిన వివరాల మేరకు దుకాణంలో ఇటీవలే అధిక మొత్తంలో మెటీరియల్ తెచ్చి పెట్టామని అందులో భాగంగానే ఇంట్లో ఉన్న మెటీరియల్ కూడా తీసుకొని వచ్చే షాపులో ఉంచామని తెలిపారు రోజులాగే గురువారం పనులు ముగించుకుని దుకాణాన్ని మూసివేసి ఇంటికి వెళ్లేమని తెలిపారు శుక్రవారం ఉదయాన్నే వచ్చి షాపులో పనులు చేస్తుండగా వెనుక వైపు నుండి పగలు వస్తూ ఉండగా చుట్టుపక్కల వారు గమనించి విషయాన్ని తెలియజేయగా అక్కడకు వెళ్లి చూడగా వెంటనే మంటలను ఒక్క సారిగా వ్యాపించాయని దగ్గరకు వెళ్లేందుకు కూడా సాధ్యం కాలేదని దుకాణంలో ఉన్న మెటీరియల్ అంతా బూడిదగా మారిపోయిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 20 లక్షల మీద సరుకంతా బూడిద అయిందని ఇప్పుడు ఏమి చేయాలో పాలు పోవడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు అదేవిధంగా అక్కడే ఉన్న ప్రసాద్ ఆటోమొబైల్ వర్క్ దుకాణం కూడా దగ్ధమైంది అందులో ఉన్న మోటారు బైక్ సామాన్లు ఇంజన్లు అన్ని కాలిపోయి మెలికలు తిరిగిపోయాయని యజమాని ప్రసాద్ తెలిపారు దీనివల్ల సుమారు ఐదు ఆరు లక్షలు నష్టం వాటిల్లిందని తెలియజేశారు ఏ విధంగా రికవరీ చేసుకోవాలో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండుదుకాణాలపై సుమారు 25 లక్షల పైగా నష్టం వాటిలిందని వారు తెలియజేశారు. ఇటీవలే బ్యాంకు నుండి రుణం కూడా తీసుకున్నానని ప్రస్తుతం రుణాన్ని చెల్లించేందుకు కూడా ఇబ్బందికరంగా మారిందన్నారు బ్యాంకు వారు పరిశీలించి ఇన్సూరెన్స్ అయినా ఇప్పించగలిగితే కొంతవరకైనా కోలుకోగలనని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# ఎంఐఎస్ కోఆర్డినేటర్‌గా బెస్ట్ అవార్డు అందుకున్న మౌనిక



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండల విద్యాశాఖ కార్యాలయంలో పనిచేస్తున్న ఎంఐఎస్ కోఆర్డినేటర్ వై.మౌనిక బెస్ట్ కోఆర్డినేటర్‌గా అవార్డు అందుకోవడం అభినందనీయం ఈమె గత 13 సంవత్సరాలుగా ఎంఐఎస్ కోఆర్డినేటర్ విధినిర్వహణలో అలసత్వం లేకుండా ఎంతో అప్రమత్తతో విధులు నిర్వహిస్తూ ఉన్నది ఆమె సేవలను గుర్తించిన ప్రభుత్వ అధికారులు ఈ అవార్డుకు ఎంపిక చేసింది అవార్డును 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా నెల్లూరులో కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ ఓ ఆనంద్ డీఈవో బాలాజీ రావు చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోవడం శుభ పరిణామం అని పలువురు ప్రశంసించారు ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం కుటుంబ సభ్యులు బంధువులు ఆమెను అభినందించారు భవిష్యత్తులో మరెన్నో ఉత్తమ అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు సందర్భంగా మానవ వనరుల కేంద్రం సిబ్బంది ఆమెను ఘనంగా సన్మానించారు.

## సచివాలయాల్లో సాతంత్ర్యదినోత్సవ వేడుకలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో, మండలంలో అన్ని సచివాలయాల్లో శుక్రవారం భారతస్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రాంతాల ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్ లు జాతీయపతాకాలను ఎగురవేశారు. పంచాయతీ కార్యదర్శులు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు. ముువ్వన్నెలజెండాలను ఎగురవేసి స్వాతంత్ర్యసమరం, సాధించిన వీరుల త్యాగాలు తదితరాల గురించి వారంతా సందేశమిచ్చారు. వాసిలిలోని సచివాలయంలో సర్పంచ్ చెలికా రమాహరి బాబు జెండా ఎగురవేయగా మండల తెలుగుదేశం అధ్యక్షుడు సుంకర పెంచల చౌదరి అతిధిగా హాజరై సందేశమిచ్చారు. అన్ని సచివాలయాల్లో కోలాహలంగా స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను నిర్వహించారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని, మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో అంగన్‌వాడీ కార్యకర్తలు శుక్రవారం భారతస్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఐసిడిఎస్ సిడిపివో ఇ.సునీలత, సూపర్‌వైజర్లు జి.కస్తూరి, డి.శ్రీదేవి, తదితరుల ఆధ్వర్యంలో ఆయా అంగన్‌వాడీ కేంద్రాల్లో అంగన్‌వాడీ కార్యకర్తలు మువ్వన్నెల జెండాలను ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యత, సమరయోధుల త్యాగాలను చిన్నారులకు, ప్రజలకు వివరించారు. అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. అత్యంత కోలాహలంగా ఈ వేడుకలను నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాలను త్రివర్ణపతాకాలు, రంగురంగుల కాగితాలతో ఆకర్షణీయంగా అలంకరించారు. ఆయా కేంద్రాల అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళలు, సహాయకులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో వాడవాడలా మువ్వన్నెలజెండా రెపరెపలు





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని వాడవాడలా, మండలంలోని గ్రామగ్రామాన శుక్రవారం భారత స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాలు, విద్యాలయాలు, సచివాలయాల్లో సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు త్రివర్ణపతాకాలను ఎగురవేశారు. స్వాతంత్ర్య దినోత్సవ సందేశాలిచ్చారు. అందరికి చాక్లెట్లు, మిఠాయిలు పంచిపెట్టారు. స్థానిక రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో భూమిరెడ్డి పావని పతాకాన్ని ఎగురవేయగా సిఐ గంగాధర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. మండల రెవిన్యూ కార్యాలయంలో తహశిల్దారు పి.పద్మజాకుమారి జెండాను ఎగురవేయగా కార్యాలయ సిబ్బంది, విఆర్వోలు తదితరులు పాల్గొన్నారు. స్తానిక కోర్టులో సీనియర్‌సివిల్‌జడ్జి బి.గాయత్రి జెండాను ఎగురవేయగా జూనియర్ సివిల్‌సడ్జి ఎల్.జగదీష్‌కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శిరాజుద్దీన్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. ఆర్అండ్‌బి కార్యాలయంలో డియియి అమానుల్లా జెండా ఎగురవేశారు. రవాణాశాఖ కార్యాలయంలో మోటర్‌వెహికల్ ఇన్స్‌పెక్టర్ ఎం.రాములు జెండాను ఎగురవేశారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ జెండా ఎగురవేయగా కమీషనర్ సి.గంగాప్రసాద్, మున్సిపల్ వైస్‌చైర్మెన్ సర్దార్, కౌన్సిలర్లు కొప్పోలు రమాదేవి, గౌస్‌బాషా, పొడమేకల పెంచలయ్యయాదవ్, మహబూబ్‌బాషా, రాజశేఖర్, శివకోటారెడ్డి, నౌషాద్‌బేగమ్, పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, బిజెపి నాయకులు కుడుముల సుధాకర్‌రెడ్డి, కరటంపాటి సుధాకర్, నున్నా సంతోష్‌కుమార్, టిడిపి నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, తోడేటి వెంకటయ్య ,మెప్మా సివో మాధవి, తదితరులు జెండావందనం చేసి సందేశాలిచ్చారు. మండలపరిషత్ కార్యాలయంలో మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి జెండాను ఎగురవేయగా ఎంపిడివో రఫీఖాన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపివో పి.సునీలత జెండా ఎగురవేశారు. పంచాయతీరాజ్, విద్యాశాఖ, ఎక్సైజ్, సబ్‌రిజిస్ట్రార్, సబ్‌ట్రెజరి, ఇరిగేషన్, సోమశిల ప్రాజెక్టు తదితర కార్యాలయాల్లో సంబంధిత అధికారులు, విద్యాసంస్థల్లో కమిటీ చైర్మెన్లు, ప్రధానోపాధ్యాయులు తదితరులు జెండాలను ఎగురవేశారు.







# మహిళలకు ఉచితబస్ సౌకర్యం ప్రారంభించిన చైర్మన్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీమేరకు మహిళలకు ఉచితబస్‌సౌకర్యాన్ని ఆయన రాష్ట్ర స్థాయిలో శుక్రవారం ప్రారంభించగా ఆత్మకూరులో ఆర్టీసీ డిపోమేనేజర్ ఎం.శివకేష్‌యాదవ్ ఆధ్వర్యంలో బస్‌సౌకర్యాన్ని స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ ప్రారంభించారు. ఆమె జెండా ఊపి ఒక ఎక్స్‌ప్రెస్, ఒక పల్లెవెలుగు బస్‌సర్వీసులను ప్రారంభించారు. పలువురు ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలమేరకు ఈకార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కూటమినేతలు ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్‌సిక్స్‌హామీలను సూపర్‌గా అమలుచేశారన్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, దీర్ఘకాలికవ్యాధిగ్రస్థులకు పెన్షన్ పెంచి ఇళ్ళవద్దనే అందించేలా అమలుచేస్తున్నారని, మహిళలకు ఉచిత గ్యాస్‌సిలిండర్లను అందించారని, మెగా డిఎస్‌సి అమలుచేశారని, చదువకునే బిడ్డల తల్లులఖాతాల్లో తల్లికివందనం నగదు జమచేశారని, రైతులకు అన్నదాతసుఖీభవ నిధులు విడుదలచేశారని, నేడు మహిళలకు ఉచితంగా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీబస్సుల్లో ప్రయాణించే సదుపాయం కల్పించారని వారు పేర్కొన్నారు. ఇచ్చిన మాటలను నిలుపుకునే నైజం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిదని, గత పాలకుల తప్పిదాలవలన రాష్ట్రం ఆర్థికసంక్షోభంలో ఉన్ని అటు అభివృద్ధి సాధిస్తూనే ఇచ్చిన సంక్షేమపథకాలను అమలుచేస్తున్నారని వారు పేర్కొన్నారు. ప్రధానంగా మహిళలకు గ్యాస్‌సిలిండర్లు, తల్లికివందనం, ఉచితబస్ ప్రయాణం కల్పించారని వారు వివరించారు. అటు అభివృద్ధిపరంగా అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు, రోడ్లు తదితర అభివృద్ధి సాధిస్తూనే ఇచ్చిన హామీలను అమలుచేస్తున్న ఘనత తమ కూటమిప్రభుత్వానిదేనని వారు వెల్లడించారు. పల్లెవెలుగు, అల్ట్రాపల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో గుర్తింపుకార్డులు చూపి మహిళలు ఉచితంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణం చేసే అవకాశం తమ ప్రభుత్వం కల్పించిదని, ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికవెసులుబాటు పొందాలని వారంతా పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సోమశిల ప్రాజెక్టుకమిటీ చైర్మెన్ వేలూరు కేశవచౌదరి, ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, రాష్ట్ర తెలుగుమహిళ నాయకురాలు పులిమి శైలజారెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం నాయకుడు దావా పెంచలరావు, ఆత్మకూరు మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మెన్ గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, ఆత్మకూరు సిండికేట్‌రైతుసేవాసహకారసంఘ చైర్మెన్ పరిటాల సత్యనారాయణ, మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, కొప్పోలు రమాదేవి, దగ్గుమాటి శివకోటారెడ్డి, మొలబంటా రాజశేఖర్, పొడమేకల పెంచలయ్యాయాదవ్, మహబూబ్‌బాషా, గౌస్‌బాషా, అనంతసాగరం మండల టిడిపి అధ్యక్షుడు మెట్టుకూరు కృష్ణారెడ్డి, బిజెపి నాయకులు కుడుముల సుధాకర్‌రెడ్డి, నున్నా సంతోష్‌కుమార్, టిడిపి నాయకులు యర్రంరెడ్డి నాగమోహన్‌రెడ్డి, చంద్రా వెంకటసుబ్బానాయుడు, ఇందూరు వెంకటరమణారెడ్డి, వల్లూరు వెంకటరమణారెడ్డి, తోడేట వెంకటయ్య, నలిశెట్టి శ్రీనయ్య, చిట్టమూరు వెంకటేశ్వర్లురెడ్డి, కిలారి సుబ్రహ్మణ్యంనాయుడు, దాసరి మధుసూధనరావు, కాపా వెంకటసుబ్బయ్య, ఖాదర్‌బాషా, సునీత, కోటేశ్వరి,ఆర్టీసీ అసిస్టెంట్ డిఎం రాజ్‌కుమార్, ఆర్టీసీ కార్మికసంఘాల నాయకులు, కార్మికులు, ప్రయాణీకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలు వద్ద 79వ స్వతంత్ర వేడుకలు

**సైదాపురం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ సుభద్ర,మాట్లాడుతూ.. స్వతంత్ర సమరయోధుల ప్రాణత్యాగం వలన మనం స్వేచ్ఛను అనుభవిస్తున్నామని మన దేశ అభివృద్ధి బాటలో ఎంతో ముందుకు పయనిస్తున్నామని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ఆశాజ్యోతి, ఆర్ఐ ప్రదీప్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

**మండల పరిషత్ కార్యాలయం :** మండల పరిషత్ కార్యాలయం నందు 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఎంపీడీవో రవీంద్రబాబు పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఎంపీడీవో రవీంద్రబాబు మాట్లాడుతూ.. ఆ రోజుల్లో స్వతంత్రం కోసం ప్రాణ త్యాగాలు బలిదానాలు గుర్తు చేసుకుంటూ దేశ భవిష్యత్తును తీర్చిదిద్దు పోవడానికి ఆలోచించే రోజు బ్రిటిష్ వారి బానిసత్వం భరించలేక ప్రాణాలు కోల్పోయిన సరే విదేశీ పాలన మన దేశంలో ఉండకూడదని పోరాడిన యోధుడు అల్లూరి సీతారామరాజు అహింస ఆయుధంగా మార్చుకొని పోరాడిన మహాత్మా గాంధీ దేశం కోసం ఇండియన్ ఆర్మీ తయారుచేసిన నేతాజీ లాంటి ఎంతోమంది మహనీయుల కృషి వల్లనే మన దేశం అభివృద్ధి బాటలో ఎంతో ముందుకు పోతుందని తెలిపారు. కార్యక్రమంలో ఏపీవో సురేంద్ర బాబు, జడ్పిటిసి పోలయ్య, మండల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**సైదాపురం పోలీస్ స్టేషన్ :** 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను సైదాపురం పోలీస్ స్టేషన్ నందు ఘనంగా నిర్వహించారు. ఎస్ఐ కాంతి కుమార్ మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ భావ్య తరాలకు తెలియజేస్తూ దేశ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడానికి ఆలోచించే రోజు, బ్రిటిష్ వారి బానిసత్వం భరించలేక ప్రాణాలు కోల్పోయిన సరే విదేశీ పాలన మనదేశంలో ఉండకూడదని పోరాడిన మహాత్మా గాంధీ దేశం కోసం ఇండియన్ ఆర్మీని తయారు చేసిన నేతాజీ 23 సంవత్సరాలు వయసులో ఉన్న నవ్వుతూ ఉరికంబుమెక్కిన భగత్ సింగ్, రాజాగూర్, సుఖదేవ్ ఆజాద్ చంద్రశేఖర్, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి లాంటి మూడు కోట్ల 15 లక్షల మంది తలలు వాల్చితే ఈనాడు స్వతంత్రం వచ్చింది కోట్లాదిమంది




అందరూ కూడా ఈ తల్లి వైభవాన్ని ప్రపంచ నలదిక్కులు చాటి చెప్పే అటువంటి రీతిలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంలో దేశ సరిహద్దుల పరిరక్షణలో సామాజిక న్యాయం కోసం సామాజిక మానవత్వం కోసం మన మన రంగాల్లో పనిచేసే ఉజ్వల భారతాన్ని నిర్మిద్దాం తెలిపారు.

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం :** సైదపురం ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం నందు 79స్వాతంత్ర దినోత్సవ వేడుకలు వైభావంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబంది విరివిగా పాల్గున్నారు. డాక్టర్ శ్రావణి మాట్లాడుతూ.. ఈరోజు మనం అనుభవిస్తున్న స్వచ్ఛ స్వతంత్రం ఎంతో మంది స్వాతంత్ర సమరయోధులు ప్రాణాత్యాగం వలన మనం స్వేచ్ఛను అనుభవిస్తున్నామని మన దేశం అభివృద్ధి బాటలో ఎంతో ముందుకు పయనిస్తునమాని వ్యాఖ్యణించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర రావు, సూపెర్వైసర్ జె.పద్మ, వైద్యసిబ్బంది.

**సైదాపురం పంచాయతీ కార్యాలయం :** సైదాపురం మండల కేంద్రంలోని సైదాపురం పంచాయతీ కార్యాలయం నందు 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంతేకాకుండా దేశ సమరయోధులను గుర్తు చేసుకుంటూ భావితరాలకు స్ఫూర్తిని అందిస్తూ పోవాలని ఉప సర్పంచ్ బొల్లిగర్ల శివకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ఇంద్రాణి పంచాయతీ సర్పంచ్ ఏందోటి శారద, పంచాయతీ సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ సుబ్రహ్మణ్య ఎడ్యుకేషనల్ అకాడమీలో స్వాతంత్ర దినోత్సవం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని శ్రీ సుబ్రహ్మణ్య ఎడ్యుకేషనల్ అకాడమీ( నవోదయ ఎంసెట్ సైనిక శిక్షణ) ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ముందుగా జాతీయ జెండాను అకాడమీ డైరెక్టర్ బిఎస్ రాజు ఎగురవేసి వందన సమర్పణ గావించారు. అనంతరం అకాడమీ విద్యార్థులచే జాతీయ జెండాలు చేతబట్టి ర్యాలీ నిర్వహించారు అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మన భారతదేశం సుమారు 200 సంవత్సరాల పైగా పరాయి పాలనలో ఉందని వారి బాధలు కష్టాలు భరించలేక మన దేశాన్ని బ్రిటిష్ వారి నుండి విడిపించేందుకు నాయకులు అనేక ఉద్యమాలు చేశారు వారి ఉద్యమ ఫలితంగా అనేక కష్టాలను అనుభవించి జైలుకు వెళ్లారన్నారు గాంధీజీ అహింసా సిద్ధాంతాన్ని ప్రతిపాదించి సత్యం అనే ఆయుధాన్ని ధరించి ఈ పోరాటాన్ని సాగించి బ్రిటిష్ వారిని గడగడలాడించారన్నారు. ఎంతోమంది ప్రాణాలను కోల్పోయారన్నారు. వారి ప్రాణత్యాగమే భారత స్వాతంత్ర్యమని ఆయన తెలిపారు ఈనాడు మనం స్వేచ్ఛగా అనుభవించడానికి జీవించడానికి వారి ప్రాణత్యాగమే మూలమన్నారు కావున స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమం అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ రవి బోధన సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు ఉన్నారు.

## మేరిగా ఆనందరావుకి నివాళి : వైసీపీ నాయకులు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా రాపూరులో ఎమ్మెల్సీ మేరీగా మురళీధర్ తండ్రి మేరిగా ఆనందరావు స్వర్గస్తులవడంతో ఆనందరావు పార్థివ దేహానికి శుక్రవారం నివాళులర్పించారు. ఆనందరావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, కాకాణి గోవర్ధన్ రెడ్డి కుమార్తె పూజిత, మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి భగవంతుని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం కల్పించాలని ఆకాంక్షించారు.

## ఎదురెదురుగా రెండు కార్లు ఢీ.. ఒకరు మృతి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** ఎదురెదురుగా రెండు కార్లు ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా మరొకరికి గాయాలైన ఉదంతం పొదలకూరు మండలంలోని మరుపూరు వద్ద శుక్రవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. నెల్లూరు నుంచి పొదలకూరుకు వస్తున్న కారును పొదలకూరు నుంచి నెల్లూరు వైపు వెళుతున్న మరో కారు వేగంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో పొదలకూరు అయ్యప్ప నగర్ కు చెందిన కారు డ్రైవర్ బాలు(19) తీవ్రంగా గాయపడి వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మరో కారు డ్రైవర్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. పొదలకూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని బస్టాండులో శుక్రవారం స్థానిక లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రను ఏర్పాటు చేయగా స్థానిక ఆర్టీసీ డిపోమేనేజర్ ఎం.శివకేష్‌యాదవ్ ప్రారంభించారు. ప్రయాణీకుల సౌకర్యార్థం లయన్స్‌క్లబ్ ప్రతినిధులు ఈ చలివేంద్రను ఏర్పాటు చేశారు. కూలింగ్‌వాటర్‌ను ప్రయాణీకులకు సరఫరాచేసేలా చలివేంద్ర ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు సోమిశెట్టి కిరణ్ కుమార్, కార్యదర్శి బచ్చు సుధాకర్, కోశాధికారి పెసల హజరత్తయ్య, ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ రాజ్‌కుమార్, ఆర్టీసీ సిబ్బంది, యూనియన్ నాయకులు, ప్రయాణీకులు తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేసిన టీడీపీ : వైసీపీ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** కడపజిల్లా పులివెందుల, ఒంటిమిట్టల్లో జెడ్పిటిసి ఉప ఎన్నికల సందర్భంగా తెలుగుదేశం, కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేసిందని ఆత్మకూరు వైసిపి నాయకులు తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం స్తానిక మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, పట్టణ వైసిపి అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, వైసిపి మున్సిపల్ విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డిలు మాట్లాడారు. ఎన్నికలు సజావుగా నిర్వమించాల్సిన ఎన్నికలకమీషన్, శాంతిభద్రతలు పరిరోఇంచాల్సిన పోలీసులు, నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన పోలింగ్ అధికారులు అధికారపార్టీతో కుమ్మక్కయ్యారని వారు విమర్శించారు. పోలింగ్‌బూతుల్లో, వెలుప సిసికెమెరాపుటేజిలను ఇవ్వాలని కోరుతున్నా పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన ఫోటోలు, వీడియోల సాక్ష్యంగానే జమ్మలమడుగు, కమలాపురం, ప్రొద్దుటూరు ప్రాంతాలకు చెందిన టిడిపి నాయకులు దొంగ ఓట్లు వేస్తూ పట్టుబడ్డారని, ఆధారాలతో మాజీ ముఖ్యమంత్రి, తమ నాయకుడు జగన్మోహన్‌రెడ్డి అధికారులకు తెలిపినా చర్యలు లేవన్నారు. పులివెందులలో ప్రజాస్వామ్యం వర్ధిల్లిందని లోకేష్ చేసిన ట్వీట్‌లోనే దొంగ ఓటర్లన్నారని, కలెక్టర్ విడుదల చేసిన ఫోటోలోనే దొంగ ఓటర్లున్నారని, ఈపరిస్థితి బట్టి ఎన్నికలు ఏవిధంగా జరిగాయో



అందరికీ అర్ధమవుతుందన్నారు. కర్నూలు డిఐజి కోయప్రవీణ్ ఎద్దేవా చేస్తూ మాట్లాడారని, తాము లేకుంటే తలలు తెగిపడేవంటూ బాధ్యతారహితంగా మాట్లాడారని వారు విమర్శించారు. వైసిపి ఏజెంట్లను బూత్‌ల్లోకి రానివ్వకుండా వైసిపి అభ్యర్థులను కూడా ఓటు వేసుకోనివ్వకుండా అక్రమాలకు పాల్పడ్డారన్నారు. ఇలాంటి ఎన్నికల్లో గెలిచామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఇలా అప్రజాస్వామికంగా నిర్వహించిన పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికలను రద్దుచేసి కేంద్ర బలగాల ఆధ్వర్యంలో తిరిగి ఎన్నికలు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈసమావేశంలో పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# వైసీపీ కార్యాలయంలో జెండా వందనం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణం లోని మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి కార్యాలయంలో శుక్రవారం భారతస్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైసిపి నాయకులు జతీయపతాకాన్ని ఎగురవేసి సందేశమిచ్చారు. వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, పట్టణ వైసిపి అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర వైసిపి మున్సిపల్ విభాగం ప్రధానకార్యదర్శి అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి తదితరులు భారతస్వాతంత్ర్యసముపార్జన, వీరుల త్యాగాలు, సాధించిన స్వాతంత్ర్య ఫలాలు గురించి వివరించారు. స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తితో అందరూ దేశభక్తి పెంపొందించుకోవాలని వారు కోరారు. దేశ స్వాతంత్ర్యంకోసం అనేకమంది మహనీయులు ప్రాణత్యాగాలు చేశారని, పరాయిపాలన దాస్యశృంఖలాలను తెంచుకొని స్వేచ్ఛావాయువులతో భారతదేశం స్వయంపాలన దిశగా అడుగులేసి 79సంవత్సరాలు గడిచాయన్నారు. త్యాగమూర్తులను స్మరించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈకార్యక్రమంలో వైసిపి ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు, జిల్లా వైసిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి పులిమి రమేష్‌రెడ్డి, నియోజకవర్గ మున్సిపల్ విభాగం అధ్యక్షుడు చెరుకూరు కామాక్షయ్యనాయుడు, నాయకులు అంద్రా సుబ్బారెడ్డి, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, వాసిపల్లి లక్ష్మిరెడ్డి, నారాయణరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, గిరినాయుడు, తోడేటి మణి, అశోక్, ఖాజావలి, బ్రహ్మనాయుడు, మస్తాన్‌వలీ, సురేష్‌యాదవ్, కొపోల్లు వెంకటేశ్వర్లు, బాల చెన్నయ్య, వెంగళరెడ్డి, కల్పనారెడ్డి, జమ్రు, సుబ్బారెడ్డి, సురేంద్ర, విష్ణు, సుబ్రహ్మణ్యంరెడ్డి, శ్రీనాయాదవ్, కొండా చినవెంకటేశ్వర్లు, గడ్డం దిలీప్, రహీమ్, ఖాదర్‌బాషా, వెంకటేష్, ప్రతాప్, ఓబయ్య, కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

# జనహిత వాత్సల్య సంస్థకు విపిఆర్ దంపతుల 5 లక్షల విరాళం

- రూ.5 లక్షల చెక్కును అందించిన వేమిరెడ్డి దంపతులు
- గత 37 ఏళ్లుగా సంస్థకు వెన్నుదన్నుగా నిలుస్తూ సహాయసహకారాలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు సిటీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు తమ గొప్ప మనసును మరోసారి చాటుకున్నారు. నిరాధార బాలబాలికలు, వృద్ధులు, నిరుపేదలకు అండదండలు అందించే నెల్లూరులోని జనహిత వాత్సల్య సేవా సంస్థకు 5 లక్షల ఆర్థిక సహాయం అందించి తమ ఉదారతను, గొప్ప మనసు చాటుకున్నారు. ఈ మేరకు శుక్రవారం నెల్లూరులోని ఎంపీ నివాసంలో సంస్థ కార్యదర్శి జీవీ సాంబశివరావు గారికి చెక్కు అందించారు. ఈ సందర్భంగా సంస్థ కార్యదర్శి సాంబశివరావు మాట్లాడుతూ మాట్లాడుతూ గత 37 ఏళ్లుగా వాత్సల్య సేవా సంస్థకు వేమిరెడ్డి దంపతులు ఆర్థిక సహాయం అందిస్తూ అన్ని విధాలా అండదండలు అందిస్తున్నారని చెప్పారు. ఏటా ఆగస్టు నెలలో సంస్థ నిర్వహణ కోసం 5 లక్షలు అందిస్తున్నారని చెప్పారు. దళిత విద్యార్థులకు వాత్సల్య విద్యా సంస్థ ద్వారా ఉచిత విద్యను అందించడం సంతోషంగా ఉంటుందన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు కేవలం ఆర్థిక సహాయం చేయడమే కాకుండా.. సంస్థలోని నిరాధార బాలబాలికలు, వృద్ధులు, నిరుపేదల బాగోగులు నిరంతరం పర్యవేక్షిస్తుంటారని వివరించారు. మంచి నీటి సదుపాయం వంటి ఇతర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులకు సంస్థ కార్యదర్శి సాంబశివరావు, గిరి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నిరుపేదలకు న్యాయ సేవలు అందించండి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నిరుపేదలకు ఉచిత న్యాయ సేవలు అందించేలా ఎమ్మార్ లా అసోసియేట్స్ పని చేయాలని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నెల్లూరు నగరంలోని లెక్చరర్ కాలనీలో అడ్వొకేట్స్ నూకరాజు మదన్ కుమార్, కాకు మురళి, శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎమ్మార్ లా అసోసియేట్స్ కార్యాలయాన్ని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు జిల్లా పరిధిలో ఒక మంచి లీగల్ సర్వీసు సంస్థను తీసుకువచ్చారన్నారు. నేటి సమాజంలో పేదలకు న్యాయం దొరకడం కష్టంగా ఉందని, అలాంటిది ఈ సంస్థ ఆ ఖాళీని భర్తీ చేస్తుందని చెప్పారు. అట్టడుగు వర్గాలకు న్యాయం చేయాలని మొరాలిటీ, రియాలిటీ తో న్యాయ సలహాలు ఇచ్చేందుకు సంస్థ పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికీ శుభాభినందనలు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, టిడిపి నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ ఇంచార్జి చక్రి, ఇతర ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువత దేశాభివృద్ధిలో పాలుపంచుకోవాలి

▶ ఆల్ఫా మెరైన్ లిమిటెడ్ కంపెనీలో స్వాతంత్ర్య దినోత్సవం : ఎంపీ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** యువత దేశాభివృద్ధిలో పాలుపంచుకోవాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు పిలుపునిచ్చారు. కొడవలూరు మండలం బొడ్డువారిపాలెంలోని ఆల్ఫా మెరైన్ లిమిటెడ్ కంపెనీలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముందుగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి కంపెనీ అధినేత సుధాకర్ యాదవ్ స్వాగతం పలికారు. అనంతరం కంపెనీ సిబ్బంది మధ్య జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గారి ఆలోచనలకు అనుగుణంగా పి4 కార్యక్రమంలో భాగంగా సుధాకర్ యాదవ్ 6 ట్రస్టులకు 25 వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని ఎంపీ చేతులమీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ... యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న సుధాకర్‌ను ఆయన ప్రశంసించారు. సుధాకర్ స్ఫూర్తితో మరింత మంది కంపెనీలు ఏర్పాటు చేయాలని కోరారు. పీ4 కార్యక్రమం కింద సహాయ కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందన్నారు. యువత దేశాభివృద్ధిలో భాగం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## జేవీవీ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని చిలకపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం బహుమతులు పంపిణీ చేయడం జరిగింది. గత కొన్ని రోజుల క్రితం ఆ పాఠశాలలో హిరోషిమా నాగసాకి డే సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలను జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు కొక్కంటి పోలయ్య నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఆ పంచాయతీ సర్పంచ్ సిద్ధంరెడ్డి రమాదేవి చేతులమీదుగా బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.